www.trinetnews.com
# తెలంగాణ ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సంపుటి 01 సంచిక 77 ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు మంగళవారం అక్టోబర్20, 2026 పేజీలు:12 వెల.10/-

**హైదరాబాద్‌లో భారీ డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్.. ఈ ప్రాంతంలోనే ఫిక్స్.. రాష్ట్రంలోనే తొలిసారి..**



2లో



# ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ ప్రారంభం

- ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- ఫ్యూచర్ సిటీ సీపీగా తరుణ్ జోషి
- ఇబ్రహీంపట్నంలో కొత్త కమిషనరేట్ ఏర్పాటు
- కార్యక్రమంలో డీజీపీ సీవీ ఆనంద్, పలువురు ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఫ్యూచర్ సిటీ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ను ప్రారంభించారు సీఎం రేవంత్ రెడ్డి. ఫ్యూచర్ సిటీ పర్యటనలో భాగంగా 2026 అక్టోబర్ 19న కొత్త కమిషనరేట్ ను ప్రారంభించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేసిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ ను ప్రారంభించారు. ఫ్యూచర్ సిటీ సీపీ తరుణ్ జోషిని వేదమంత్రాల నడుమ కుర్చీలో కూర్చోబెట్టారు. అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డీజీపీ సీవీ ఆనంద్, ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, కాలే యాదయ్య, ప్రకాష్ గౌడ్, కార్పొరేషన్ చైర్మన్లు సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో కొత్త బోర్లకు అనుమతులివ్వొద్దు : సీఎస్ సంజయ్ జాజు



2లో..

హైదరాబాద్:
ఎల్‌నినోపై ఉమ్మడి జిల్లాల ప్రత్యేక అధికారులతో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.



# హుస్నాబాద్ రైతులకు దసరా కానుక

- ఇందిరమ్మ వరద కాలువ పనులకు ప్రభుత్వ అనుమతులు
- రూ.211.172 కోట్ల పనులకు పరిపాలనా ఆమోదం
- కాలువల సీసీ లైనింగ్‌కు రూ.40.779 కోట్లతో టెండర్లు
- 38 బ్రిడ్జిల నిర్మాణానికి అనుమతి
- 22 గ్రామాలు, 24,398 ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

హుస్నాబాద్ నియోజకవర్గ రైతాంగానికి సాగునీటి సౌకర్యాలు మరింత మెరుగుపరిచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం దసరా కానుక అందించిందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పరిధిలోని ఇందిరమ్మ వరద కాలువ ప్యాకేజీ-3 పనులకు సంబంధించి ప్రభుత్వం జీవో నెం.518 ద్వారా కీలక పరిపాలనా అనుమతులు మంజూరు చేసిందని వెల్లడించారు.

ఎగ్జిక్యూటివ్పూడండి

రైతులకు సాగునీరు అందించడంతో పాటు నీటిపారుదల వ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి పేర్కొన్నారు. ఇందులో భాగంగా రూ.211.172 కోట్లతో వేరియేషన్ ఎస్టిమేట్-II కు పరిపాలనా ఆమోదం లభించగా, మరోవైపు ఎడమ, కుడి ప్రధాన కాలువల్లో సీసీ లైనింగ్, అదనపు నిర్మాణాల కోసం రూ.40.779 కోట్లతో కొత్త టెండర్లు పిలిచేందుకు ప్రత్యేకంగా అనుమతి మంజూరైందని తెలిపారు.

వీవీ= కుడి ప్రధాన కాలువ పరిధిలో హుస్నాబాద్ నియోజకవర్గంలోని చిగురుమామిడి, సైదాపూర్ మండలాల్లో మొత్తం 38 బ్రిడ్జిల నిర్మాణం చేపట్టనున్నారు. ఈ పనులతో 22 గ్రామాలకు చెందిన రైతులకు, మొత్తం 24,398 ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనం చేకూరనుంది.



## శంషాబాద్ ఎయిర్ పోర్ట్ ఎక్స్ అకౌంట్ హ్యాక్

హైదరాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ ఎక్స్ అకౌంట్ హ్యాక్ అయింది. దీంతో ఒక్కసారిగా ఎయిర్ పోర్టు అధికారుల్లో గందరగోళం నెలకొంది. గమనించిన అధికారులు వెంటనే రీస్టోర్ చేయడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

మ్యాప్‌లుచూడండి

2026 అక్టోబర్ 19న ఎయిర్ పోర్ట్ ఎక్స్ ఖాతాను హ్యాక్ చేశారు దుండగులు. ఐటీ టీమ్ వెంటనే గుర్తించి అకౌంట్ రికవర్ చేసినట్లు ఎయిర్ పోర్ట్ సిబ్బంది తెలిపారు.



## పాతబస్తీలో అగ్నిప్రమాదం.. వస్త్రదుకాణంలో చెలరేగిన మంటలు

హైదరాబాద్:
నగరంలోని పాతబస్తీలో అగ్నిప్రమాదం జరిగింది. చార్మినార్ పరిధి మదీనా క్రాస్‌రోడ్డులోని ఓ వస్త్ర దుకాణం, గోదాములో మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో స్థానికులు భయాందోళనకు గురై పరుగులు తీశారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఐదు ఫైరింజన్లతో అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు యత్నిస్తున్నారు.



2లో

## షైదుబాయ్ విమాన ఘటనపై పైలట్ స్మిత్ మచ్చర్ స్పందన

- ప్లంబర్ ల్యాండింగ్ కథనం తనకు తెలియదని వెల్లడి
- దాడి తర్వాత విమానం కూలకుండా చూడటమే లక్ష్యమని వ్యాఖ్య
- కాక్‌పిట్ డోర్ తెరిచేందుకు తీవ్రంగా ప్రయత్నించానని వివరణ
- టీవీ షో చూసి విమానాన్ని నియంత్రించానని ప్లంబర్ యానివ్ హయూన్ గతంలో వెల్లడి

## డ్రగ్స్ తయారీ, సరఫరా గుట్టురట్టు

- తెలంగాణ, మహారాష్ట్రలో డ్రగ్స్ తయారీ కేంద్రాలపై పోలీసుల దాడులు
- 27.2 కిలోల మెఫెడ్రోన్, 56.98 కిలోల అసిటోన్ స్వాధీనం
- డ్రగ్స్ తయారీకి ఉపయోగించే రసాయనాలు, పరికరాలు సీజ్
- డ్రగ్స్ సరఫరా నెట్‌వర్క్‌పై పోలీసుల దర్యాప్తు
- 11 మంది అరెస్ట్.. మరో 13 మంది కోసం గాలింపు కొనసాగింపు



2లో..

సింథటిక్ డ్రగ్స్ తయారీ ముఠా గుట్టురట్టు

హైదరాబాద్:
తెలంగాణ ఈగల్ ఫోర్స్ పోలీసులు సింథటిక్ డ్రగ్స్ తయారీ ముఠా గుట్టురట్టు చేశారు. అంతర్రాష్ట్ర సింథటిక్ డ్రగ్స్ తయారీ, సరఫరా నెట్‌వర్క్‌ను ఛేదించారు. మహారాష్ట్రలోని గోండియా జిల్లా మారేగవ్‌లో రహస్య ల్యాబ్‌లో డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు గుర్తించారు. డ్రగ్స్ తయారీకి వినియోగించినట్లు అనుమానిస్తున్న పరికరాలు, రసాయనాలను స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణ, మహారాష్ట్రలో విస్తరించిన డ్రగ్స్ తయారీ, సరఫరా నెట్‌వర్క్‌పై ఈగల్ ఫోర్స్ బృందాలు దర్యాప్తు చేస్తున్నాయి.



# కన్నెపల్లి వద్ద కాఫర్ డ్యామ్ నిర్మించాలి

- రూ.25 కోట్లతో నిర్మాణం చేపట్టాలి
- రోజుకు 2 టీఎంసీల నీరు వృథా
- అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో నీటి నిల్వకు అవకాశం
- రైతులకు సాగునీరు అందించాలి
- పనులు చేపట్టకుంటే నిరసనలు: కవిత

2లో

కన్నెపల్లి:
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కరువు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో గోదావరి జలాలను సమర్థంగా వినియోగించుకుని రైతులను ఆదుకోవాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన కన్నెపల్లి (లక్ష్మీ) పంప్‌హౌస్‌ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు ద్వారా నీటి వినియోగం, సాగునీటి సరఫరా, కరువు నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. మ్యాప్‌లుచూడండి.



## తెలుగు ప్రజలకు వైఎస్ జగన్ విజయదశమి శుభాకాంక్షలు

తాడేపల్లి:
తెలుగు ప్రజలకు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. లోక కంఠకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు.. చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండగే విజయదశమని తెలిపారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తిమంతమైనదైనా.. అంతిమ విజయం మంచినే వరిస్తుందన్నారు. "ఆ జగన్మాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలనీ.. రాష్ట్రంలోని ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలనీ.. ఆ కనకదుర్గమ్మవారి దీవెనలు, ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకుంటున్నాను" అని వైఎస్ జగన్ తెలిపారు.



మిగతాది 2లో

## నకిలీ నంబర్‌ప్లేట్లపై హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల కొరడా

- 8 నెలల్లో 100 మందిపై క్రిమినల్ కేసులు
- నకిలీ నంబర్లతో వాహనాలు నడిపిన వారిపై చర్యలు
- 100 వాహనాలు సీజ్.. వీటిలో 88 బైక్‌లు, 12 కార్లు
- చలాన్ల నుంచి తప్పించుకునేందుకు నకిలీ ప్లేట్ల వినియోగం



2లో

# టీ పౌడిలో పురుగుమందుల అవశేషాలు

- 36 బ్లాక్ టీ నమూనాల్లో 28లో పురుగుమందుల గుర్తింపు
- అసిటమిప్రిడ్, ఇమిడాక్లోప్రిడ్‌పై FSSAI మార్గదర్శకాలు
- అవశేషాల గరిష్ఠ పరిమితులపై స్పష్టత
- టీ కొనుగోలులో నాణ్యతపై వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి

నిద్ర లేచినప్పటి నుంచి పడుకునే వరకు ఏదో ఒక సమయంలో టీ సిప్ చేయకుండా ఉండలేము కదా. కనీసం రోజుకు నాలుగు కప్పుల చాయ్ పడకుంటే చాలా మందికి పొద్దు గడవదు. కొందరైతే నీళ్లు తాగినట్లు పొద్దంతా ఏదో ఒక వంకతో తాగుతూనే ఉంటారు. అలాంటి వారికి ఇది షాకింగ్ న్యూస్ . టీ పౌడర్ లో పురుగు మందుల అవశేషాలపై ఫుడ్ సేఫ్టీ అథారిటీ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది.

# శంషాబాద్ ఎయిర్ పోర్ట్ ఎక్స్ అకౌంట్ హ్యాక్

మొదటిపేజీ తరువాయి

కాళేశ్వరం ప్రాజెక్టులో బ్యారేజీలతో పాటు రిజర్వాయర్లు, కాలువలు ఉన్నాయని కవిత అన్నారు. కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద సుమారు రూ.25 కోట్ల వ్యయంతో కాఫర్ డ్యామ్ నిర్మిస్తే నెల నుంచి నెలన్నర రోజుల్లో పనులు పూర్తి చేసే అవకాశం ఉందని తెలిపారు. ఈ నిర్మాణం ద్వారా మేడిగడ్డ బ్యారేజీతో సంబంధం లేకుండా గోదావరి జలాలను వినియోగించుకునే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు.

కన్నెపల్లి పంప్‌హౌస్ పరిధిలో రోజుకు రెండు టీఎంసీల నీరు వృథాగా దిగువకు వెళ్తోందని పేర్కొన్న ఆమె, కాఫర్ డ్యామ్ నిర్మాణం చేపడితే అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో నీటిని నింపేందుకు అవకాశం ఏర్పడుతుందని తెలిపారు.దీనివల్ల సాగునీటి అవసరాలను తీర్చడంతో పాటు ఇప్పటికే ఉన్న ఆయకట్టును స్థిరీకరించవచ్చని వివరించారు.

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయని, వానాకాలం పంటలు చేతికొచ్చే పరిస్థితి కనిపించడం లేదని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. 'మన నీళ్లు మనకు కావాలి' అనే నినాదంతో పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని గుర్తుచేశారు. గోదావరి, కృష్ణా నదుల జలాలను సమర్థంగా వినియోగించుకుంటే కరువు పరిస్థితులను కొంతమేర ఎదుర్కోవచ్చన్నారు. మ్యాప్‌లుచూడండి

ఈ ఏడాది పది లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయినట్లు ప్రభుత్వం చెబుతోందని ఆమె ప్రస్తావించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కాలువల పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని కోరారు. కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు రైతులకు అవసరమైన విద్యుత్ సరఫరా కల్పించడంతో పాటు ప్రాణహిత నదిలో అందుబాటులో ఉన్న నీటిని కూడా వినియోగించుకోవాలని సూచించారు.

తెలంగాణలో సుమారు 21 వేల చెరువుల్లో నీరు లేక మత్స్యకారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కవిత తెలిపారు. సాగునీటి అవసరాలతో పాటు చెరువుల్లో నీటి లభ్యతను పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. తుపాకులగూడెం ప్రాంతం నుంచి గోదావరి--కావేరి నదుల అనుసంధానంపై కూడా దృష్టి సారించాలని సూచించారు.

కాళేశ్వరం ప్రాజెక్టులో నీటి వినియోగం, సాగునీటి సరఫరాపై ప్రభుత్వం తక్షణ నిర్ణయాలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీలు విమర్శలకే పరిమితం కాకుండా కరువు నివారణకు నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలని అన్నారు.

కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద కాఫర్ డ్యామ్ నిర్మాణంపై ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. నెల నుంచి నెలన్నర రోజుల్లో నిర్మాణ పనులు ప్రారంభించకపోతే నిరసనలు చేపట్టి ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. రైతులకు సాగునీరు అందించడం, ప్రస్తుత ఆయకట్టును కాపాడటం, అందుబాటులో ఉన్న గోదావరి జలాలను సమర్థంగా వినియోగించుకోవడం అత్యవసరమని కవిత అన్నారు.

# టీ పొడిలో పురుగుమందుల అవశేషాలు

మొదటిపేజీ తరువాయి

తేయాకు తోటల్లో పురుగులు, కీటకాలు, చెదల నివారణ కోసం క్రిమిసంహార మందులను కొడుతుంటారు. దీని కోసం అసిటమైప్రిడ్, ఇమిడాక్లోప్రిడ్ వంటి పురుగుమందులను పిచికారీ చేస్తుంటారు. అయితే టీపొడర్ గా చేసే క్రమంలో తేయాకును శుద్ధి చేసినప్పటికీ కొన్ని విషపూరిత అవశేషాలు ఉండిపోతాయి. ఇవి మోతాదుకు మించితే ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపింది.

**ఎంత మోతాదులో ఉంటే సేఫ్:**

టీపొడర్లో ఉండే పురుగు మందుల అవశేషాలు ఎంత మోతాదులో ఉండాలి.. అంతకు మించితే పరిణామాలు ఏంటనే దానిపై FSSAI గైడ్ లైన్స్ విడుదల చేసింది. అసిటమైప్రిడ్ అవశేషాలు కిలోకు 20 మిల్లీగ్రాములు (20పీపీఎం), ఇమిడాక్లోప్రిడ్ కిలోకు 50 మిల్లీ గ్రాములు (50 పీపీఎం) మించరాదని గరిష్ట అవశేష పరిమితి (Maximum Residue Limit - MRL) గురించి తెలిపింది.

**MRL అంటే ఏమిటి?**

MRL (Maximum Residue Limit ) అనేది ఒక ఆహార ఉత్పత్తిలో చట్టబద్ధంగా అనుమతించే గరిష్ట పురుగుమందుల అవశేషాల పరిమాణం. ఇటీవల దేశంలో 36 బ్లాక్ టీ శాంపుల్స్ పై జరిపిన పరీక్షల్లో, 28 నమూనాలలో 11 రకాల పురుగుమందులు గుర్తించారు. అయితే వాటి కచ్చిత పరిమాణం ఎంత అనేది వెల్లడించలేదు. అయితే కొన్ని కంపెనీలు లిమిట్ కు లోబడే టీపొడర్ తయారు చేస్తున్నప్పటికీ.. FSSAI ప్రకారం ఇక నుంచి స్ట్రిక్ట్ గా ఫాలో కావాల్సి ఉంటుంది. వినియోగదారులు కూడా అవగాహన కలిగి ఉండటం మంచిది.

# హైదరాబాద్‌లో భారీ డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్.. ఈ ప్రాంతంలోనే ఫిక్స్.. రాష్ట్రంలోనే తొలిసారి..

మొదటిపేజీ తరువాయి

తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. ఎల్బీనగర్-హయత్ నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్‌కు ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర రోడ్డు, రవాణశాఖ మంత్రి నితిన్ గడ్కరీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఢిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్-హయత్ నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్‌తో పాటు తెలంగాణలోని ఇతర రహదారులు, ప్రాజెక్టులపై చర్చించారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్-హయత్ నగర్ డబుల్ డెక్కర్ ప్రాజెక్ట్‌కు కేంద్రమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇక కృష్ణా నదిపై నిర్మించనున్న ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి కూడా నితిన్ గడ్కరీ ఆమోదం తెలిపారు. ఇక హైదరాబాద్-శ్రీశైలం హైవేపై ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సంబంధించి డీపీఆర్ సిద్దం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

తెలంగాణలో ఐదు రోప్ వేలకు కేంద్రం ఆమోదం తెలిపింది. పర్వతమాల ప్రాజెక్ట్ కింద రాష్ట్రంలో 5 రోప్



వేలకు నితిన్ గడ్కరీ ఆమోదముద్ర వేశారు. ఇక హైదరాబాద్-అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంపై నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. కృష్ణానదిపై ఐకానిక్ కేబుల్ బ్రిడ్జి శంకుస్థాపన ప్రతిపాదనకు గడ్కరీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ ప్రత్యేక భేటీలో తెలంగాణలోని కీలక ప్రాజెక్టులపై చర్చ జరిగింది. అన్ని విషయాలపై నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారు. కృష్ణానదిపై ఐకానిక్ బ్రిడ్జి వల్ల ఏపీ, తెలంగాణ మధ్య అనుసంధానం మరింత పెరగనుంది. దీని వల్ల రవాణా, పర్యటానికి ఉపయోగపడనుంది. ఇక హైదరాబాద్-అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే వల్ల రెండు ప్రధాన నగరాలకు కనెక్టివిటీ పెరగనుంది. ఎల్బీనగర్-హయత్ నగర్ మధ్య 7.1 కిలోమీటర్ల మేర ఈ ఫ్లైఓవర్ ఉంటుంది. డబుల్ డెక్కర్ మోడల్‌లో దీనిని నిర్మించనున్నారు. నాగ్‌పూర్‌లో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మల్టీ లైటర్ డబుల్ డెకర్ విధానంలో ఉంటుంది. కింద సాధారణ రోడ్లు ఉండనుండగా.. మధ్యలో మూడు లైన్ల ఫ్లైఓవర్, పైభాగంలో మెట్రో రైళ్లు వెళ్లేలా డిజైన్ చేయనున్నారు.

ఈ ఎలివేటెడ్ కారిడార్ వల్ల ఎల్బీనగర్, హయత్ నగర్ మధ్య ట్రాఫిక్ భారీగా తగ్గనుంది. ప్రస్తుతం ఈ రూట్లో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎల్బీనగర్, హయత్ నగర్ మధ్య అనేక కాలనీలు ఉండగా.. ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుంది. దీంతో ఈ రెండు ప్రాంతాల మధ్య ఫ్లైఓవర్ నిర్మించాలనే ప్రతిపాదనలు ఎప్పటినుంచో ఉన్నాయి. ఇప్పుడు ఎట్టకేలకు కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో

# పండగకు ముందే మేకను కోసి మటన్ విందు చేసుకున్నారు.. కట్‌చేస్తే.. ఒకరి తర్వాత ఒకరు..

కామారెడ్డి జిల్లాలో తీవ్ర విషాదం వెలుగు చూసింది. పిట్లం మండలం అన్నారం తండాలో విందు వికటించి దాదాపు 13 మంది అస్వస్థతకు గురయ్యారు. మటన్ తిన్న వెంటనే వాంతులు చేసుకోవడంతో వారిని వెంటనే ఆస్పత్రికి తరలించారు కుటుంబ సభ్యులు. ప్రస్తుతం వారికి ఆస్పత్రిలో వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

మటన్ తిని 13 మంది అస్వస్థతకు గురైన విషాద ఘటన కామారెడ్డి జిల్లాలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. పిట్లం మండలం అన్నారం తండాకు చెందిన ఓ కుటుంబం దసరా పండుగకు ముందే కుటుంబ సభ్యులతో కలిసి విందు చేసుకుంది. ఈ విందులో భాగంగా కుటుంబ సభ్యులు ఓ భారీ మేకపోతును కోసి మటన్



కూరను వండారు. తర్వాత అందరూ కలిసి సంతోషంగా భోజనం చేశారు.

అయితే భోజనం చేసిన కాసేపటికే మటన్ తిన్న వారు ఒక్కొక్కరిగా వాంతులు చేసుకోవడం మొదలుపెట్టారు. మరికొందరికి వాంతులు, విరేచనాలు కూడా మొదలయ్యాయి. ఇలా నలుగురు చిన్నారులతో సహా మొత్తం 13 మంది కుటుంబ సభ్యులు అస్వస్థతకు గురయ్యారు. దీంతో వీరిని వెంటనే బాన్సువాడలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు కుటుంబ సభ్యులు. అక్కడ వారిని పరీక్షించిన వైద్యులు చికిత్స అందించారు. ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

ఈ విషయం తెలిసిన వెంటనే స్థానిక ఆర్డీవో రవీందర్ రెడ్డి ఆస్పత్రికి వెళ్లి అస్వస్థతకు గురైనవారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు.

# విమానాన్ని ప్లంబర్ ల్యాండ్ చేయగలరా..?

## : స్మిత్ మచ్చర్ ఏమన్నారంటే..?

మొదటిపేజీ తరువాయి

ప్రపంచవ్యాప్తంగా దిగ్భ్రాంతి సృష్టించిన ఫ్లైదుబాయ్ విమాన ఘటనలో ప్లంబర్ యానివ్ హయూన్ పేరు మారుమోగింది. ఎయిర్‌క్రాష్ ఇన్వెస్టిగేషన్ టీవీ షో చూసి, విమానం సురక్షితంగా ల్యాండ్ కావడంలో అతడు కీలక పాత్ర పోషించారంటూ వార్తలు వచ్చాయి. వాటిపై పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్ స్పందించారు.

యూఏఈ లో చికిత్స పొందుతోన్న స్మిత్ మచ్చర్ అంతర్జాతీయ మీడియాతో నాటి విషయాలను గుర్తుచేసున్నారు. "నిజం చెప్పాలంటే నాకు ఆ ప్లంబర్ స్టోరీ తెలియదు. ఆకస్మికంగా జరిగిన దాడి తర్వాత విమానం కూలిపోకుండా చూడటంపైనే నా శక్తినంతా కూడదీసుకున్నాను. నన్ను కాపాడుకోవడం గురించి ప్రయత్నించాను. ఒక సీనియర్ అధికారి మాట్లాడుతూ విమానం కెప్టెన్ నియంత్రణలో ఉందని చెప్పడం నాకు గుర్తుంది. ఒక ప్లంబర్ విమానాన్ని ల్యాండ్ చేయగలరా..? లేదా..? అని నేను ఎలాంటి ఊహాగానాలు చేయాలనుకోవడం లేదు" అని మచ్చర్ అన్నారు. దాడి తర్వాత పరిస్థితులు ఎలా మారాయో పూర్తిగా గుర్తులేవన్నారు. ఒకవైపు దాడి జరుగుతున్నా.. ఎన్నో ప్రయత్నాల తర్వాత సీట్‌బెల్ట్ తీసుకొని, కాక్‌పిట్ డోర్ తెరవగలిగానని చెప్పారు. విమానాలు నడపడంలో ఏమాత్రం అనుభవం లేని ప్లంబర్ యానివ్ హయూన్.. అత్యవసర సమయంలో ఫ్లైదుబాయ్ విమానాన్ని నియంత్రించాడని, అందుకు టీవీ షో ఉపయోగపడిందని వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. " వృత్తిరీత్యా నేనో ప్లంబర్‌ను. కానీ, ఎయిర్‌క్రాష్ ఇన్వెస్టిగేషన్ టీవీ షో చూశా. అది గుర్తుకొచ్చే.. కంట్రోల్ స్టిక్స్‌ను వెనక్కి లాగాను. ఆ వెంటనే ఆఫ్‌డ్యూటీలో ఉన్న పైలట్ విమానాన్ని తన నియంత్రణలోకి తీసుకున్నారు. ఆ తర్వాత సౌదీ అరేబియాలోని తబుక్‌లో దాన్ని సురక్షితంగా దించడంతో మేమంతా ఊపిరిపీల్చుకున్నాం" అని నాడు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు వెల్లడించిన సంగతి తెలిసిందే.

# శంషాబాద్ ఎయిర్ పోర్ట్ ఎక్స్ అకౌంట్ హ్యాక్

మొదటిపేజీ తరువాయి

గుర్తు తెలియని వ్యక్తులు అకౌంట్ హ్యాక్ చేసి యాక్సెస్ తీసుకున్నారు. వెంటనే గుర్తించి రీస్టోర్ చేశాం. యదావిధిగా మళ్లీ అకౌంట్ ను వినియోగించడం జరుగుతుంది. హ్యాక్ కు సంబంధించిన వివరాలను సైబర్ క్రైమ్ డిపార్ట్మెంట్ తో పాటు ఎక్స్ సంస్థకు ఫిర్యాదు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు.
ఎక్స్ అకౌంట్ ఎయిర్ పోర్ట్ ఆపరేషనల్ సిస్టంతో కలపలేదని.. దీంతో రెగ్యులర్ ఫ్లైట్ ఆపరేషన్స్, ప్యాసెంజర్ సర్వీసులకు ఎలాంటి అంతరాయం కలిగే అవకాశం లేదని పేర్కొంది. దర్యాప్తు కొనసాగుతోంది.

# నకిలీ నంబర్‌ప్లేట్లు.. 100 మందిపై క్రిమినల్ కేసులు

మొదటిపేజీ తరువాయి

నకిలీ నంబర్‌ప్లేట్లతో వాహనాలు నడుపుతున్న వారిపై ట్రాఫిక్ పోలీసులు చర్యలకు ఉపక్రమించారు. గత 8 నెలల వ్యవధిలో 100 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి.. వారి వాహనాలను సీజ్ చేశారు. ఈ మేరకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రకటన విడుదల చేశారు. వాహనాల రిజిస్ట్రేషన్ నంబర్ల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. అనధికారిక రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్లను ప్రదర్శిస్తున్న వాహనదారులపై చర్యలకు ఉపక్రమించారు. ట్రాఫిక్ చలాన్‌ల నుంచి తప్పించుకోవడంతోపాటు, తమ వాహనాలను గుర్తించకుండా నకిలీ నంబరు ప్లేట్లను వినియోగిస్తున్నారనే ఫిర్యాదులు పెరగడంతో పోలీసులు చర్యలు చేపట్టారు. సీజ్ చేసిన వాహనాల్లో 88 ద్విచక్రవాహనాలు, 12 ఫోర్ వీలర్ వాహనాలు ఉన్నాయి.

# సింథటిక్ డ్రగ్స్ తయారీ ముఠా గుట్టురట్టు

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ ఈగల్ ఫోర్స్ పోలీసులు సింథటిక్ డ్రగ్స్ తయారీ ముఠా గుట్టురట్టు చేశారు. అంతర్రాష్ట్ర సింథటిక్ డ్రగ్స్ తయారీ, సరఫరా నెట్‌వర్క్‌ను ఛేదించారు. మహారాష్ట్రలోని గోండియా జిల్లా మారేగవ్‌లో రహస్య ల్యాబ్‌లో డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు గుర్తించారు. డ్రగ్స్ తయారీకి వినియోగించినట్లు అనుమానిస్తున్న పరికరాలు, రసాయనాలను స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణ, మహారాష్ట్రలో విస్తరించిన డ్రగ్స్ తయారీ, సరఫరా నెట్‌వర్క్‌పై ఈగల్ ఫోర్స్ బృందాలు దర్యాప్తు చేస్తున్నాయి.

ఆగస్టు 8న బీబీనగర్ పోలీసుల తనిఖీల్లో భారీగా డ్రగ్స్, రసాయనాలను పోలీసులు పట్టుకున్నారు. 27.2కిలోల మెఫెడ్రోన్, 56.98 కిలోల అసిటోన్ స్వాధీనం చేసుకున్నారు. అప్పట్లో ముగ్గుర్ని అదుపులోకి తీసుకున్న బీబీనగర్ పోలీసులు.. కొండమడుగు, మౌలాలి ప్రాంతాల్లోని ల్యాబ్‌లతో సంబంధాలపై దర్యాప్తు చేశారు. డ్రగ్స్ తయారీకి ఉపయోగించే ప్రొపియోనిల్ క్లోరైడ్ సరఫరాపై ఆరా తీశారు. ఈ క్రమంలోనే మహారాష్ట్రకు చెందిన జేఎస్‌వీ గ్లోబల్స్ యజమాని జైరాజ్ కృష్ణ శెట్టిని అక్టోబర్ 17న ఈగల్ ఫోర్స్ అరెస్టు చేసింది. రసాయనాల సరఫరా, ల్యాబ్ నిర్వహణ, ప్రత్యేక పరికరాలు సమకూర్చడంలో ఎవరెవరి పాత్ర ఉందనే కోణంలో ఆయన్ను విచారించగా తీగలాగితే డొంక కదిలినట్లు మొత్తం ముఠా గుట్టురట్టయింది. మెఫెడ్రోన్‌తోపాటు అల్ప్రాజోలమ్, ఎఫెడ్రిన్ తయారీ ఆరోపణలపైనా దర్యాప్తు చేసిన పోలీసులు.. 11 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. మరో 13 మంది పరారీలో ఉండగా.. వారి కోసం గాలింపు కొనసాగుతోంది.

# హైదరాబాద్‌లో కొత్త బోర్లకు అనుమతులివ్వొద్దు: సీఎస్ సంజయ్ జాజు

మొదటిపేజీ తరువాయి

తాగునీరు, విద్యుత్ సమస్య రాకుండా మండల స్థాయి వరకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. పరిశ్రమలకు పవర్‌కట్ ఉండబోదని, యాజమాన్యాలు ఆందోళన పడొద్దని చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ పొదుపుగా వాడాలని ఆదేశించారు. హైదరాబాద్‌లో నిర్మాణాల కోసం కొత్త బోర్లకు అనుమతులు ఇవ్వొద్దని చెప్పారు. మరోవైపు నల్లాలకు మోటార్లు పెట్టకుండా స్పెషల్ డ్రైవ్ చేపట్టనున్నట్లు ప్రత్యేకాధికారి జయేశ్ రంజన్ తెలిపారు. నవంబర్ 1 నుంచి నిర్మాణ పనులకు గ్రీన్ ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తామన్నారు.

# టైగర్ ష్రాఫ్‌పై కాల్పులు: బైక్ వదిలి రైలులో పరారీ.. ఎలా చిక్కారంటే?

బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్‌పై కాల్పుల ఘటన ముంబయిలో తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలో నిందితుల్ని 24 గంటల్లోపే అరెస్టు చేసిన ముంబయి పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. నిందితుడి తుపాకీలో తలెత్తిన సాంకేతిక లోపం వల్లే నటుడు సురక్షితంగా బయటపడినట్లు పలువురు భావిస్తున్నారు. నిందితులు ఏడు రౌండ్లలో కాల్పులు జరపగా.. పలు తూటాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో నిందితుల్లో ఎవరూ మైనర్లు లేరని స్పష్టం చేశారు. ముంబయి పోలీసుల కళ్లుగప్పి కోటాకు పారిపోయిన నిందితులను ఎలా పట్టుకున్నారో డీసీపీ రాజ్‌తిలక్ రౌషన్ మీడియాకు వెల్లడించారు.

**అలా ప్లాన్ చేసి.. ఇలా చిక్కి..**

ఆదివారం సాయంత్రం 7గంటల సమయంలో జుహులో బైక్‌పై ముగ్గురు రాగా.. వారిలో ఇద్దరు నటుడిపై కాల్పులు జరిపినట్లు ముంబయి డీసీపీ రాజ్‌తిలక్ రౌషన్ తెలిపారు. అనంతరం ముంబయి నుంచి సూరత్ మీదుగా కోటాకు పారిపోగా.. ఆ మార్గాన్ని గుర్తించినట్లు వివరించారు. నిందితులు తొలుత అంధేరీ వెస్ట్ సమీపంలో మోటార్ బైక్‌ను వదిలేసి.. లోకల్ ట్రైన్‌లో వెళ్లారని, అక్కడి నుంచి యాప్ ఆధారిత క్యాబ్‌లో సూరత్ వెళ్లి.. పుణె-జైపుర్ ఎక్స్‌ప్రెస్ ఎక్కారన్నారు. ఆ తర్వాత పోలీసులు వారిని కోటా రైల్వే స్టేషన్‌లో గుర్తించి అదుపులోకి తీసుకున్నారని వివరించారు. నిందితులు జైపూర్ నుంచి బస్సులో దిల్లీ మీదుగా నేపాల్ వెళ్లాలని ప్లాన్ చేసుకున్నారన్నారు. ఈ దాడి తర్వాత నిందితులు పోలీసుల కళ్లుగప్పి పారిపోయేందుకు పలు రకాల రవాణా మార్గాలను ఉపయోగించుకోవాలని ప్లాన్ చేసుకున్నారని, అయితే.. సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక విశ్లేషణ, క్షేత్రస్థాయి దర్యాప్తుతో ముంబయి క్రైం బ్రాంచ్ పోలీసులు వారి కదలికల్ని గుర్తించి.. రాజస్థాన్ పోలీసులను అప్రమత్తం చేయడంతో కోటా రైల్వే స్టేషన్‌లో పట్టుబడ్డారని ఈ ఘటనపై దర్యాప్తునకు 20 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**కాల్పుల్లో వాడిన బైక్‌పై ఆరా!**

రెండు ఆయుధాలతో కాల్పులు జరిపారని పోలీసులు తెలిపారు. నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుల్లో ఇద్దరు హరియాణాకు చెందిన వారు కాగా.. ఒకరు బిహార్‌కు చెందిన వ్యక్తి ఉన్నట్లు వెల్లడించారు. కాల్పుల సమయంలో వాడిన బైక్‌కు సంబంధించిన వివరాలను ఆరా తీశారు. ఈ బైక్‌ను సెప్టెంబర్ 11న నిందితుడు కొనుగోలుచేశాడని, అతడు ర్యాపిడో డ్రైవర్‌గా పనిచేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. 2022 నుంచి ఈ బైక్ నలుగురి చేతులు మారినా.. రిజిస్ట్రేషన్ బదిలీ కాలేదని పేర్కొన్నారు.టైగర్ ష్రాఫ్‌పై కాల్పులు: బైక్ వదిలి రైలులో పరారీ.. ఎలా చిక్కారంటే?
బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్‌పై కాల్పుల ఘటన ముంబయిలో తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలో నిందితుల్ని 24 గంటల్లోపే అరెస్టు చేసిన ముంబయి పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. నిందితుడి తుపాకీలో తలెత్తిన సాంకేతిక లోపం వల్లే నటుడు సురక్షితంగా బయటపడినట్లు పలువురు భావిస్తున్నారు. నిందితులు ఏడు రౌండ్లలో కాల్పులు జరపగా.. పలు తూటాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో నిందితుల్లో ఎవరూ మైనర్లు లేరని స్పష్టం చేశారు. ముంబయి పోలీసుల కళ్లుగప్పి కోటాకు పారిపోయిన నిందితులను ఎలా పట్టుకున్నారో డీసీపీ రాజ్‌తిలక్ రౌషన్ మీడియాకు వెల్లడించారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
మంగళవారం అక్టోబర్20, 2026
www.trinetnews.com

# ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల వినియోగంలో వేగం పెంచాలి

**ఆర్థిక సంస్కరణలు, వనరుల సమీకరణ, రుణాల పునర్వ్యవస్థీకరణపై ప్రత్యేక దృష్టి**
**-ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:** ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి బడ్జెట్‌లో కేటాయించిన సబ్‌ప్లాన్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించడానికి వేగం పెంచాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. కేటాయింపులకు అనుగుణంగా నిధుల వ్యయాన్ని వేగవంతం చేయడంతోపాటు, నిధుల వినియోగంలో వెనుకబడిన శాఖలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మరోవైపు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు ఆర్థిక శాఖలో సంస్కరణలు, ఆదాయ వనరుల సమీకరణ, రుణాల పునర్వ్యవస్థీకరణపై సమగ్ర కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సోమవారం ఆర్థిక శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో భట్టి విక్రమార్క ఎస్సీ, ఎస్టీ ప్రోగ్రెస్ సబ్‌ప్లాన్ అమలు, శాఖల వారీగా బడ్జెట్ కేటాయింపులు, ఇప్పటివరకు జరిగిన వ్యయం, రాష్ట్ర ఆర్థిక నిర్వహణకు సంబంధించిన అంశాలను సమీక్షించారు. కేటాయించిన నిధులు నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ఖర్చయ్యేలా సంబంధిత శాఖలు బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, సామాజిక, ఆర్థిక సాధికారత కోసం కేటాయించిన నిధుల వినియోగంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. జనాభా ప్రాతిపదికన కేటాయించిన సబ్‌ప్లాన్ నిధులు ఆయా వర్గాల సంక్షేమం, అభివృద్ధికి సమర్థవంతంగా ఉపయోగపడేలా శాఖలవారీగా వ్యయ ప్రణాళికలను పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. చట్ట నిబంధనలు, బడ్జెట్ కేటాయింపులకు అనుగుణంగా సాధారణ పద్దుల తరహాలోనే ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక పద్దుల కింద కేటాయించిన నిధులను కూడా పూర్తిస్థాయిలో వినియోగించాలని ఆదేశించారు. నిధుల ఖర్చులో ఉన్న అంతరాలను గుర్తించి, వాటిని అధిగమించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. నిధుల వినియోగంలో వెనుకబడిన శాఖలతో ఆర్థిక శాఖ అధికారులు ప్రత్యేకంగా సమీక్షలు నిర్వహించి, ఖర్చుల పురోగతిని వేగవంతం చేయాలని సూచించారు. ఈ మేరకు ముందుగా ఖర్చులో ఎక్కువ గ్యాప్ ఉన్న మొదటి ఐదు శాఖలు వ్యవసాయం, వైద్యం, ఇంధనం, పురపాలక, పంచాయతీరాజ్, సాంఘిక సంక్షేమం, పరిశ్రమలు, గిరిజన సంక్షేమ, తరువాత క్రమంలో ఇతర శాఖల కార్యదర్శులతో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. ఆయా శాఖలకు కేటాయించిన నిధులు, ఇప్పటివరకు జరిగిన వ్యయం, మిగిలిన నిధుల వినియోగానికి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చించి, నివేదిక రూపొందించాలని సూచించారు. ఆర్థిక సంస్కరణలతో ఆదాయ వనరుల పెంపు

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేసేందుకు అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించుకోవడంతోపాటు, అదనపు ఆదాయ మార్గాలను గుర్తించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. బడ్జెట్ రూపకల్పనలో వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటూ, వ్యయ నియంత్రణ, నిధుల సద్వినియోగం, అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన ఆర్థిక వనరుల లభ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఆర్థిక శాఖలో అమలు చేస్తున్న సంస్కరణలు, ప్రభుత్వ ఆదాయ వనరుల సమీకరణకు చేపడుతున్న చర్యలు, రుణాల పునర్వ్యవస్థీకరణపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. రాష్ట్ర ఆర్థిక నిర్వహణ దీర్ఘకాలిక ప్రయోజనాలకు అనుగుణంగా ఉండేలా పటిష్టమైన ప్రణాళికలు రూపొందించాలని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆర్థిక నిర్ణయాలు తీసుకోవాలని పేర్కొన్నారు.

**నిపుణుల సలహాలతో మెరుగైన ఆర్థిక నిర్వహణ**

ఆర్థిక నిర్వహణలో అత్యుత్తమ ప్రమాణాలను పాటించేందుకు అనుభవజ్ఞులైన కన్సల్టెంట్లు, ఆర్థిక రంగ నిపుణుల సేవలను వినియోగించుకోవాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. నిపుణుల సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు. బడ్జెట్ కేటాయింపులు, నిధుల వ్యయం, అభివృద్ధి కార్యక్రమాల అమలు మధ్య సమన్వయం ఉండేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులకు సూచించారు. సంక్షేమానికి కేటాయించిన నిధులు అర్హులైన వర్గాలకు ప్రయోజనం చేకూర్చేలా వినియోగం కావడంతోపాటు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ స్థిరత్వం, అభివృద్ధి లక్ష్యాల సాధనకు సమర్థవంతమైన ఆర్థిక నిర్వహణ అవసరమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఫైనాన్స్, ప్లానింగ్ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్, ఫైనాన్స్ స్పెషల్ సెక్రటరీ సిక్తా పట్నాయక్‌తో పాటు ఇతర ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పారదర్శక రెవెన్యూ సేవలు, రైతులకు చట్టబద్ధమైన భూ హక్కులు

**భూవివాదాల శాశ్వత పరిష్కారం లక్ష్యంగా రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణం**
**భూభారతితో ఏళ్లనాటి భూ సమస్యలకు పరిష్కారం**
**34 నెలల్లో 12.40 లక్షల పాస్‌బుక్కుల జారీ**
**- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19**

ప్రజలకు మెరుగైన, పారదర్శక రెవెన్యూ సేవలు, రైతులకు చట్టబద్ధమైన భూ హక్కులు, భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లక్ష్యంగా రెవెన్యూ వ్యవస్థను పునర్నిర్మిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్ , సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత ప్రభుత్వంలోని పెద్దల నిర్లక్ష్యం, నిర్వాకం, స్వార్థపూరిత నిర్ణయాల వల్ల పదేళ్లలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా అస్థవ్యస్తమైందని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలు సలహాల మేరకు రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రజలకు చేరువ చేస్తున్నామని తెలిపారు. సోమవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. భూభారతి చట్టం అమలు, రైతులకు పట్టాదారు పాస్‌బుక్కుల పంపిణీ, రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన భూముల రీ-సర్వే, భూ సమస్యల పరిష్కారం, ఇటీవల తీసుకున్న కీలక నిర్ణయాల అమలు తీరును సుదీర్ఘంగా సమీక్షించారు. ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత పారదర్శకంగా, వేగంగా అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో మరింత బాగా పనిచేయాలని ఆదేశించారు.

ప్రజలు కోరిన భూవివాదాలు లేని తెలంగాణ ఉండాలన్న సంకల్పంతో చారిత్రాత్మకమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏప్రిల్ 14, 2025 నుంచి ఇప్పటి వరకు 5,68,858 పాస్ బుక్కులు జారీ చేశామని అలాగే ఈ చట్టానికి ముందు 6,71,508 మొత్తం ఈ 34 నెలల్లో 12,40,366 పాస్ బుక్ లను రైతులకు అందజేయడం జరిగిందని చెప్పారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు భూభారతి చట్టంలో పేర్కొన్న విధంగా రీ-సర్వే ద్వారా పరిష్కారం చూపుతున్నామన్నారు. కొన్ని దశాబ్దాలుగా భూమిని సాగు చేస్తున్నా రికార్డుల్లో హక్కులు లేక ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమై ఇబ్బందులు పడుతున్న రైతులకు తమ ప్రభుత్వం అండగా నిలిచి సమగ్ర సర్వే నిర్వహించి వాస్తవ సాగుదారులను గుర్తించి వారికి చట్టబద్ధమైన హక్కులు కల్పిస్తున్నామన్నారు. ఇప్పటికే మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం, నారాయణపురం రెవెన్యూ గ్రామంలో రీ-సర్వే నిర్వహించి గిరిజనులు, గిరిజనేతరుల సమస్యను పరిష్కరించి 906 మంది రైతులకు 1,600 ఎకరాలకుపైగా హక్కులు కల్పించామన్నారు. సూర్యాపేట జిల్లా నూతనకల్, మద్దిరాల మండలాలలో 15 గ్రామాలల్లో రీ-సర్వే ద్వారా 2,400 మంది రైతులకు 3,450ఎకరాలకు పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో పట్టాదారు పాస్‌బుక్‌లతో రైతులకు బ్యాంకు రుణాలు, రైతు భరోసా, ఇతర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందే అవకాశం లభించిందన్నారు. అలాగే ములుగు జిల్లా ముల్కాపల్లి మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ, అశ్వరావుపేట, దమ్మపేట, ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలాల్లో ఈ రీసర్వే పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆయా ప్రాంతాల్లో దశాబ్దాలుగుఆ కొనసాగుతున్న సమస్యకు పరిష్కరించి త్వరలోనే హక్కుదారులకు పాస్‌బుక్కులు అందిస్తామన్నారు.

ఇదే పద్ధతిలో ఇతర ప్రాంతాల్లో కూడా సర్వే నిర్వహించి దశాబ్దాలుగా భూమిపై హక్కుల కోసం ఎదురు చూస్తున్న ప్రజలకు హక్కులు కల్పించే విధంగా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజాకోణంలో రెవెన్యూ శాఖలో ప్రభుత్వం తీసుకుంటున్న విధాన పరమైన నిర్ణయాలు, ఉత్తర్వులు క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు జరిగినప్పుడే ప్రజలకు మేలు జరుగుతుందని దీనిని దృష్టిలో పెట్టుకొని పనిచేయాలని అన్నారు. జనగామ జిల్లాలో ఫుడ్ పార్క్ ఏర్పాటుపై ఆ జిల్లా కలెక్టర్‌తో చర్చించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ సెక్రటరీ డి.ఎస్.లోకేష్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తదితరులు పాల్గొన్నారు.

# శీతల జలాల మత్స్య సాగుతో పర్వత ప్రాంతాలకు ఆర్థిక బలం

**ట్రౌట్ చేపల పెంపకం, ఎగుమతుల విస్తరణపై కేంద్ర కార్యదర్శి సమీక్ష**




**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:** హిమాలయ రాష్ట్రాల్లో శీతల జలాల మత్స్య సాగును గ్రామీణ ఉపాధి, ఆదాయ వృద్ధికి ప్రధాన వనరుగా అభివృద్ధి చేయాలని కేంద్ర మత్స్యశాఖ కార్యదర్శి డాక్టర్ అభిలక్ష్ లిఖి పేర్కొన్నారు. ఉత్తరాఖండ్‌లోని పితోరాగఢ్ కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో కోల్డ్‌వాటర్ ఫిషరీస్ క్లస్టర్ అభివృద్ధి, ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్‌వై) అమలు, భవిష్యత్ కార్యాచరణపై సమీక్షించారు. ట్రౌట్ చేపల పెంపకందారులు, రాష్ట్ర మత్స్యశాఖ అధికారులు, పరిశోధన సంస్థలు, నాబార్డు తదితర సంస్థల ప్రతినిధులు ప్రత్యక్షంగా, వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. దేశంలోని హిమాలయ ప్రాంతాలు రెయిన్‌బో ట్రౌట్ చేపల పెంపకానికి అనుకూలంగా ఉన్నాయని లిఖి తెలిపారు. ఈ వనరులను సమర్థంగా వినియోగించేందుకు ఉత్తరాఖండ్‌లోని పితోరాగఢ్, హిమాచల్‌ప్రదేశ్‌లోని కుల్లు, జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్, లడఖ్‌లోని కార్గిల్‌లో ప్రత్యేక మత్స్య క్లస్టర్లను కేంద్రం ప్రకటించినట్లు వివరించారు. ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, జమ్మూకశ్మీర్, లడఖ్, సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్‌లలో పీఎంఎంఎస్‌వై కింద 5,600కు పైగా చేపల పెంపక కాలువలు, 54 హ్యాచరీలు, 293 శీతల గిడ్డంగులు, 260 చేపల దాణా తయారీ యూనిట్లకు అనుమతులు మంజూరయ్యాయి. గత దశాబ్దంలో ట్రౌట్ ఉత్పత్తి ఆరు రెట్లు పెరిగి, ఏటా దాదాపు ఐదు వేల మెట్రిక్ టన్నులకు చేరింది. పర్వత రాష్ట్రాల్లో మత్స్యరంగ మౌలిక వసతుల బలోపేతానికి రూ. 2,299 కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టినట్లు సమావేశంలో వెల్లడించారు. ఉత్తరాఖండ్‌లో గత ఆరేళ్లలో రూ. 317 కోట్ల పెట్టుబడులతో 1,638 చేపల పెంపక కాలువలు, పది హ్యాచరీలు, ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు. ఇండో--టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ) పోస్టులకు ఇప్పటికే రూ. 2.10 కోట్ల విలువైన 45 మెట్రిక్ టన్నులకు పైగా ట్రౌట్ చేపలను సరఫరా చేసినట్లు తెలిపారు. రాష్ట్రం నుంచి ఈ ఏడాది జూన్‌లో నేపాల్‌కు తొలిసారిగా ఐదు మెట్రిక్ టన్నుల ట్రౌట్ చేపలను ఎగుమతి చేయడాన్ని కేంద్ర కార్యదర్శి అభినందించారు. చేప పిల్లల కొరత, దాణా సరఫరాలో ఇబ్బందులు, తక్కువ ఉత్పాదకత, శీతల రవాణా సదుపాయాల లోటుపై సమావేశంలో చర్చించారు. 40 లక్షల చేప పిల్లల అవసరానికి ప్రస్తుతం 15 లక్షలే ఉత్పత్తి అవుతున్నట్లు గుర్తించారు. ఒక్కో పెంపక కాలువలో వెయ్యి కిలోల వరకు ఉత్పత్తికి అవకాశం ఉన్నప్పటికీ, ప్రస్తుతం 250 కిలోలకే పరిమితమవుతోందని పేర్కొన్నారు. ఈ లోటును అధిగమించేందుకు చిన్న హ్యాచరీలు, దాణా తయారీ కేంద్రాలు, శీతలీకరణ వాహనాలు, కోల్డ్ స్టోరేజీలు, చేపల వ్యాధి నిర్ధారణ ప్రయోగశాలలను అభివృద్ధి చేయాలని లిఖి సూచించారు. మహిళల భాగస్వామ్యం, పర్యావరణ పర్యాటకం, చేపల వ్యర్థాల వినియోగానికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు. విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్ల సమీపంలో కోల్డ్ స్టోరేజీల ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. మున్సియారిలో మహిళా ట్రౌట్ రైతులతో ఐక్యరాజ్యసమితి ఆహార, వ్యవసాయ సంస్థ సహకారంతో ప్రయోగాత్మక ప్రాజెక్టు చేపట్టాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. స్టార్టప్‌లు, పారిశ్రామికవేత్తల భాగస్వామ్యాన్ని పెంచాలని కోరారు. అధిక దాణా ఖర్చుల నేపథ్యంలో ఐటీబీపీకి సరఫరా చేసే ట్రౌట్ చేపల ధరలను సవరించాలని రైతులు విజ్ఞప్తి చేశారు. శిక్షణ, సాంకేతిక సహకారం అవసరమని తెలిపారు. చేపలతో తయారుచేసే ఫిష్‌బాల్స్, ఫిష్‌ఫింగర్స్ వంటి ఉత్పత్తుల విక్రయాల ద్వారా రోజుకు సుమారు రూ.ఐదు వేల ఆదాయం పొందుతున్నట్లు మత్స్య రైతు రేఖా జోషి వివరించారు. పరిశోధన సంస్థలు, ప్రభుత్వ శాఖలు, సహకార సంఘాలు, ఆర్థిక సంస్థలు సమన్వయంతో పనిచేస్తే శీతల జలాల మత్స్య సాగును అధిక విలువ కలిగిన వాణిజ్య రంగంగా తీర్చిదిద్దవచ్చని లిఖి పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర పథకాల సమన్వయంతో గ్రామీణ జీవనోపాధిని బలోపేతం చేసి, ఎగుమతి అవకాశాలను విస్తరించాలని పిలుపునిచ్చారు.

# తాగునీరు, విద్యుత్ కొరత రాకుండా ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించుకోవాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19: :** ఎల్-నినో ప్రభావంతో తాగునీరు, విద్యుత్ కొరత రాకుండా జిల్లా, మండల స్థాయిలోనూ ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు. ఎల్-నినో నేపథ్యంలో రాష్ట్రం లోని ఉమ్మడి జిల్లాలకు ప్రభుత్వం నియమించిన సీనియర్ ఐఏఎస్ అధికారులతో సోమవారం నాడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా సి.ఎస్ సంజయ్ జాజు మాట్లాడుతూ, ఇప్పటికే ఎల్ నినో ప్రభావంతో ఏర్పడనున్న తీవ్ర పరిస్థితులను ఎదుర్కోవడానికి రాష్ట్ర స్థాయిలో వివిధ శాఖల వారీగా ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించి ఎప్పటికప్పుడు తగు ఆదేశాలు జారీ చేస్తున్నామని, ఇదే విధంగా సూక్ష్మ స్థాయిలోనూ తగు ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి ఆశాజనకంగా లేనప్పటికీ వ్యవసాయానికి, గృహోపయోగ అవసరాలకు అందిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఏవిధమైన పవర్ కట్ విధించడంలేదని అన్నారు. విద్యుత్ సరఫరా విషయంలో పరిశ్రమల యాజమాన్యాలు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ ను పొదుపుగా వినియోగించాలని ఇప్పటికే ఆదేశాలు జారీచేశామన్నారు. పగటి పూట అత్యవసర పరిస్థితుల్లో మాత్రం 25 డిగ్రీల పరిమితిలో ఏ. సి లను వాడాలని, సాయంత్రం ఆరు గంటల తర్వాత ఏ.సీ ల వాడకం పూర్తిగా తగ్గించాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని థర్మల్ స్టేషన్లలో గరిష్ట స్థాయిలో విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని, యాదాద్రి థర్మల్ కేంద్రంలో గరిష్ట స్థాయిలో విద్యుత్ ఉత్పత్తిని చేయడానికి ఈ కేంద్రానికి ప్రత్యేకంగా కేటాయించిన 5 గురు స్పెషల్ అధికారులు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎల్-నినో ప్రభావాన్ని తెలియచేసేందుకు త్వరలో అఖిల పక్ష సమావేశం జరుగుతుందని , అదేవిధంగా క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం కూడా ఉంటుందని సి.ఎస్ తెలిపారు.

వ్యవసాయ అవసరాలకు స్థానికంగా ఉండే నీటి వనరులనుండి అక్రమంగా ప్రత్యేకంగా మోటార్లద్వారా నీటిని తోడుతున్నారని, దీనిద్వారా, అధిక లోడ్ పడి స్థానికంగా ట్రాన్స్ ఫార్మర్లు కాలి పోతున్నాయని విద్యుత్ శాఖ అధికారులు వివరించారు.

మంజీరా, సింగూరు ద్వారా నీటి సరఫరా లేనందున, ఈ జలాశయాలనుండి వచ్చే 110 ఎం. జి. డి ల నీటిని, ప్రత్యామ్నాయ మార్గాలైన మిషన్ భగీరథ నుండి 60 ఎం. జి. డీ లను, కృష్ణా ఇతర సోర్సులా ద్వారా నీటిని తీసుకుంటున్నామని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో, కేవలం తాగునీటి అవసరాలకుమాత్రమే నిబంధనలను అనుసరించి బోరు బావుల తవ్వకానికి అనుమతించాలని, నిర్మాణ ఇతర పనులకు మాత్రం కొత్తగా బోరుబావుల తవ్వకానికి అనుమతించవద్దని, కేవలం తాగునీటి అవసరాలకు ప్రస్తుతం ఉన్న బోరుబావులను మరింత లోతుగా తవ్వడానికి అనుమతిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ తెలిపారు. నగరంలో నల్లాలకు అక్రమంగా మోటార్లను బిగించి పెద్ద ఎత్తున నీటిని తోడే విధానంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని, హైడ్రా తదితర ఏజెన్సీ లతో కలసి అక్రమ నీటి మోటార్లను ఏరివేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. నవంబర్ ఒకటవ తేదీనుండి హైదరాబాద్ నగరంలో నిర్మాణ పనులకు ఎస్.టి.పి ల ద్వారా వచ్చే ట్రీట్మెంట్ వాటర్ ను గ్రీన్ ట్యాంకర్ల ద్వారా అందచేయనున్నట్టు వెల్లడించారు. రంగారెడ్డి జిల్లాలో భూ గర్భ జలాల మట్టం గణనీయంగా పడిపోతున్నందున, తాగునీటికి ఏవిధమైన సమస్య లేకుండా ప్రత్యామ్నాయ ప్రణాళికలను రూపొందించి అమలు చేస్తున్నామని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ అన్నారు. నల్గొండ జిల్లాలో ఉపాధి హామీ పనులను మరింత ముమ్మరంగా చేస్తున్నామని ప్రత్యేక కార్యదర్శి హరిచందన తెలిపారు. కరీంనగర్ జిల్లాలో వచ్చే జూన్ మాసం వరకు తాగు నీటి సమస్య లేదని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బీ.డి.ఎక్కా అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు ప్రణాలికను రూపోంచి అమలు చేస్తున్నామని కార్యదర్శి ఇలంబర్తి చెప్పారు. మహబూబ్ బాద్, ఖమ్మం, సూర్యాపేట జిల్లాలకు జూన్ వరకు తాగు నీరు అందించాలంటే పాలేరు రిజర్వాయర్ లో నాలుగు టీ.ఎం.సి ల జలాలు కావాలని, ప్రస్తుతం ఈ జలాశయంలో రెండు టీ.ఎం.సి ల జలాలే ఉన్నాయని ఖమ్మం జిల్లా ప్రత్యేకాధికారి అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిత్తల్, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, మున్సిపల్ శాఖ కార్యదర్శి టీ. కె. శ్రీదేవి, నార్తన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ సి.ఎం.డి వరుణ్ రెడ్డి, ఎస్. పి .డీ. సీ.ఎల్ సి.ఎం.డి జితేష్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

# కాఫర్ డ్యాం నిర్మించాలి -టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:**




కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన కన్నెపల్లి లక్ష్మీ పంపుహౌస్‌ను టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత సందర్శించారు. కన్నెపల్లి పంప్ హౌజ్ వ్యూ పాయింట్ నుంచి గోదావరి ప్రవాహన్ని పరిశీలించారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నెలకొన్న నీటి సమస్యను పరిశీలించేందుకు కవిత పర్యటన కొనసాగుతోంది. ఈ సందర్భంగా టీఆర్ఎస్ చీఫ్ మాట్లాడుతూ.. ప్రాణహిత నీటిని మళ్లించేందుకు కాఫర్ డ్యాం నిర్మించాలని డిమాండ్ చేశారు. నవంబర్ నెలాఖరులోగా కాఫర్ డ్యాంను నిర్మించకుంటే కన్నెపల్లి పంపు హౌస్ వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు.మేడిగడ్డను బూచీగా చూపి రైతులకు నష్టం చేయవద్దని కవిత అన్నారు. ప్రశ్నించి, పోరాడటమే కాకుండా ప్రభుత్వానికి పరిష్కార మార్గాలను చెబుతున్నామన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారం కావాలన్న చిత్తశుద్ధితో తాము ఇక్కడ వరకు వచ్చామని తెలిపారు. ఏదో రాజకీయాలు చేస్తూ టీవీల్లో కనిపించాలనే ఉద్దేశం ఉన్న పార్టీ టీఆర్ఎస్ కాదని.. తాము చేసిన సూచనలను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని రైతులకు మేలు చేయాలని కవిత డిమాండ్ చేశారు.

# పల్లె పండుగ రోడ్డు తవ్వేసిన వారిపై నాన్ బెయిలబుల్ కేసులు

**రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద చర్యలకు ఉప ముఖ్యమంత్రివర్యుల ఆదేశం**
**ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్న పవన్ కళ్యాణ్**

**తిరుపతి, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:**
తిరుపతి జిల్లా, పుల్లంపేట మండల పరిధిలోని అనంతసముద్రం, పాపక్కగారిపల్లె గ్రామాల మధ్య పల్లెపండుగ కార్యక్రమం ద్వారా నిర్మించిన రోడ్డును ధ్వంసం చేసిన ఘటనను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తీవ్రంగా పరిగణించారు. ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసిన వైసీపీ నాయకుడు సుబ్బారెడ్డిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం రోడ్డు ధ్వంసం, తదుపరి చర్యలపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో సమీక్షించారు. వారం రోజుల క్రితం పల్లెపండుగ 3.0 ద్వారా రూ. 4.75 కోట్లతో నిర్మించిన



రోడ్డును సుబ్బారెడ్డి అనే వ్యక్తి,
వెంకటసుబ్బారెడ్డి అనే మరో వ్యక్తి సాయంతో 100 మీటర్ల మేర ట్రాక్టర్‌తో దున్నేశారని, గ్రామస్థులు ఇచ్చిన సమాచారం మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్టు అధికారులు వివరించారు. సాయంత్రంలోపు అరెస్టు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా బాధ్యులపై తీసుకోవాల్సిన చర్యలపై పవన్ కళ్యాణ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజలకు సౌకర్యం కలిగించే ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం క్షమించరాని నేరమని, పల్లెపండుగ రోడ్డు ధ్వంసం చేసిన వ్యక్తిపై నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు పెట్టాలని ఆదేశించారు. ప్రజా ధనంతో నిర్మించిన రహదారిని ధ్వంసం చేయడం అనేది దుర్మార్గపు చర్య అనీ, ఆ చర్యలకి పాల్పడ్డ నాయకులు, వారి వెనుక ఉన్నవారినీ కూడా చట్టం ముందు నిలబెట్టాలని స్పష్టం చేశారు. ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం ఇచ్చే మౌలిక సదుపాయాలుకి ఎవరు నష్టం చేశారో వారి నిజ స్వరూపం అందరికీ తెలియచేయాలి అన్నారు. అనంతసముద్రం, పాపక్కగారిపల్లె గ్రామాల మధ్య రోడ్డును ధ్వంసం చేసిన వ్యక్తులపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ని వర్తింపజేసి జరిగిన నష్టాన్ని వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు.

# ఫ్యూచర్ సిటీ కమీషనరేట్ కార్యాలయాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:**
తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది.
ఫ్యూచర్ సిటీ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా ఇబ్రహీంపట్నంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీజీపీ సీవీ ఆనంద్, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ (సీపీ ) తరుణ్ జోషితో పాటు పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.
ఫ్యూచర్ సిటీ భవిష్యత్ అవసరాలు, పారిశ్రామిక, నివాస ప్రాంతాల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ కొత్త కమిషనరేటు తీర్చిద్దినట్లు అధికారులు వెల్లడించారు.
యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' సందర్శన:
కమిషనరేట్ ప్రారంభోత్సవం సీఎం రేవంత్ రెడ్డి యాచారం



మండలం మంగలితండా వద్ద నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్మెంట్ క్యాంపస్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని



సందర్శించారు. ఆ ప్రాంగణంలోనే నిర్వహించబోయే ఇన్వెస్ట్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు

# శ్రీయుత గౌరవనీయులైన,సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్,

**సంగారెడ్డి జిల్లా గారికి.**
**విషయం-సంగారెడ్డి లో ని నారాయణరెడ్డి కాలనీ/ మర్ఫ్ నగర్ లోని మంజీరా టవర్స్ ప్రక్కన (గతంలో ఉన్న కల్లు దుకాణానికి అనుకుని ఉన్న) మోర్ సూపర్ మార్కెట్ వెనుకాల, మా సిపిఐ పార్టీ కార్యాలయాన్ని, స్థలని ఆక్రమిస్తున్న దుండగుల నుండి రక్షించి తిరిగి మాకు ఇప్పించుట గురించి.....**
నా మనవి ఏమనగా నేను ఎం. ఏ రెహమాన్ సిపిఐ పార్టీ సంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి అయ్యా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సుమారుగా 1985 సంవత్సరంలో కామ్రేడ్ నారాయణరెడ్డి గారి ఆధ్వర్యంలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని భూ పోరాటం చేసి ప్రభుత్వంతో చర్చించి ప్రభుత్వ భూమి లో వందలాది ఇండ్ల స్థలాలు ఇప్పించడం జరిగింది మరియు ఆ కాలనీల కు కామ్రేడ్ మర్ఫ్ నగర్ 'కామ్రేడ్ నారాయణరెడ్డి కాలనీ' అని పేరు పెట్టారు, అదే క్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యాలయానికి కూడా ఈ ఇండ్ల కు అనుకోని ఉన్న దాదాపు 250 గజాల స్థలాన్ని బహుషా సర్వే నెంబర్ 195/3 లో ఆనాడు కేటాయించడం జరిగింది ఆ కార్యాలయం/స్థలం మా పార్టీ పట్టణ కార్యదర్శి కామ్రేడ్ వాజీర్ బేగ్ గారి పర్యవేక్షణలో ఉండేది వాజీర్ బేగ్ గారు ఒక్క సంవత్సరం క్రితం ఆకాసుమత్తుగా మరణించారు ఆయన మరణం తో పర్యవేక్షకులు ఎవరు లేకపోవడం తో ఆ రెండు రూములతో నిర్మించిన కార్యాలయం నిర్లక్ష్యనికి గురి అయింది అదే అదునుగా చూసిన కొంతమంది దుండగులు కార్యాలయాన్ని నెల మట్టం చేసి అట్టి ప్రధాన నివాస ప్రాంత



స్థలంలో అక్రమంగా టిఫిన్ సెంటర్ ను నిర్మించాలని జోరుగా ప్రయత్నం చేస్తున్నారు కావున తమరితో మనవి చేయడమేమనగా ప్రజల కోసం అహర్నిశలు పనిచేసే కమ్యూనిస్టులకు కార్యాలయానే దేవాలయంగా భావించే కార్యాలయ స్థలాన్ని పరిరక్షించుట కొరకు తమరు తమరి సిబ్బందితో వెంటనే పూర్తి విచారణ జరిపించి మా కార్యాలయ స్థలాన్ని మాకు ఇప్పించగలరని తమరితో ప్రాధేయ పడుతున్నాము అలాగే మా కార్యాలయ స్థలాన్ని ఆక్రమించాలనుకున్న వారిపై పూర్తి విచారణ జరిపి అవసరమైతే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోగలరని తమరితో విన్నవించుకుంటున్నాము,ఇదే విషయం పై తేదీ 12-10-2026 నాడు గ్రీవెన్స్ లో జిల్లా ఆదికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది అట్టి గ్రీవియన్స్ ఐ.డి. DSANG12102600052 అక్నాలెడ్జెంట్ను తమరికి వెనుకాల జతపరుస్తున్నాను




**ఎం ఏ.రెహమాన్**
**సిపిఐ పార్టీ సంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి**
**సెల్-9533951344,**
**7569894058**
**1)సంగారెడ్డి జిల్లా కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ గారికి.**
**2) సంగారెడ్డి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గారికి.**

# కంది మండల కేంద్రంలో దుర్గాభవాని అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

▪ జై భవానీ యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు..
ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించిన ఎమ్మెల్యే

సంగారెడ్డి జిల్లా కంది మండల కేంద్రంలో జై భవానీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గాభవాని అమ్మవారిని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి సన్నిధిలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు.
అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి



ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు తొలగిపోవాలని, కరువు కాటకాలు రాకుండా, విద్యుత్, తాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రజలంతా ప్రశాంతమైన జీవితం గడపాలని అమ్మవారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు.
అమ్మవారి ఆశీస్సులతో ప్రజల కష్టాలు తొలగిపోయి, గ్రామాలు సుభిక్షంగా ఉండాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరియాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, మధుసూదన్ రెడ్డి,మోహన్ రెడ్డి, కృష్ణ గౌడ్ , శంకర్ గౌడ్, ఆనంద్ రావు, రవికుమార్, నందకిషోర్, వీరేశం, జంగయ్య, గౌస్, నవాజు,మురళి, భవానీ యూత్ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# సదాశివపేటశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వైభవంగా ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు

**సదాశివపేట సంకల్ప వారధి ప్రతినిధి**
సదాశివపేట పట్టణంలోని స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో గత తొమ్మిది రోజులుగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ అమ్మవారు 9 విశిష్ట అవతారాలలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు ప్రతిరోజూ శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు, హోమాలు, అర్చనలు నిర్వహించారు.
ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మరియు ప్రముఖులు పాల్గొని



అమ్మవారిని దర్శించుకున్నారు.

# స్పెషల్ క్యాంపెయిన్--6లో డీఎస్ఐఆర్ గణనీయ పురోగతి

**7,781 ఫైళ్ల సమీక్ష.. 95 ప్రాంతాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 19 (ట్రైనెట్ న్యూస్):**
ప్రత్యేక ప్రచార కార్యక్రమం--6 అమలులో శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధన విభాగం (డీఎస్ఐఆర్) గణనీయ పురోగతి సాధించింది. కేంద్ర శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఈ విభాగం అక్టోబర్ 2 నుంచి పరిశుభ్రత, పెండింగ్ అంశాల పరిష్కారం, ఈ--వ్యర్థాల తొలగింపు, సమర్థ రికార్డుల నిర్వహణకు ప్రాధాన్యమిస్తూ కార్యక్రమాలు చేపడుతోంది.
డీఎస్ఐఆర్ కార్యదర్శి మార్గదర్శకత్వంలో, నోడల్ అధికారి పర్యవేక్షణలో సీఎస్ఐఆర్, సీఈఎల్, ఎన్ఆర్డీసీ సంస్థల సమన్వయంతో లక్ష్యాల సాధనకు చర్యలు కొనసాగుతున్నాయి. సమీక్షించాలని నిర్దేశించుకున్న 9,805 భౌతిక ఫైళ్లలో ఇప్పటివరకు 7,781 ఫైళ్లను పరిశీలించి, 1,448 ఫైళ్లను తొలగించారు.
ఈ--ఫైళ్ల సమీక్ష, నిబంధనల సరళీకరణలో వందశాతం లక్ష్యాలను సాధించారు. పెండింగ్‌లో ఉన్న ప్రజా ఫిర్యాదులు, అప్పీళ్లలో 95 శాతం పరిష్కరించారు. దేశవ్యాప్తంగా 150 ప్రాంతాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలనే లక్ష్యానికి గాను డీఎస్ఐఆర్, సీఎస్ఐఆర్ ప్రధాన కార్యాలయాలు, పరిశోధనశాలల్లోని 95 ప్రాంతాల్లో కార్యక్రమాలు పూర్తయ్యాయి.
ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు రూ.12,08,047 ఆదాయం సమకూరగా, 2,980 చదరపు అడుగుల స్థలం వినియోగానికి అందుబాటులోకి వచ్చింది. మిగిలిన వ్యవధిలో కార్యకలాపాలను మరింత వేగవంతం చేసి, నిర్దేశిత లక్ష్యాలను పూర్తిగా సాధించాలని డీఎస్ఐఆర్ భావిస్తోంది. పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన ఆరోగ్యకర భారత నిర్మాణానికి అనుగుణంగా మెరుగైన కార్యాలయ వాతావరణాన్ని కల్పించేందుకు కృషి కొనసాగిస్తామని తెలిపింది.

# స్వచ్ఛతా హీ సేవా--2026 విజయవంతం

**9,845 లక్షిత ప్రాంతాల రూపురేఖలు మార్చిన స్వచ్ఛతా కార్యక్రమాలు**



**న్యూఢిల్లీ, అక్టోబర్ 19 (ట్రైనెట్ న్యూస్):**
కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వచ్ఛతా హీ సేవా--2026' ప్రచార కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, అనుబంధ కార్యాలయాలు పాల్గొన్నాయి.
ప్రచారంలో భాగంగా 9,845 స్వచ్ఛతా లక్షిత ప్రాంతాలను మెరుగుపరిచారు. మొత్తం 937 బహిరంగ ప్రదేశాలను శుభ్రం చేయడంతోపాటు, జలవనరుల శుద్ధికి 143 కార్యక్రమాలు నిర్వహించారు. వ్యాధుల నివారణ లక్ష్యంగా 276 ఆరోగ్య పరీక్షా శిబిరాలను ఏర్పాటు చేశారు.
న్యూఢిల్లీలోని కర్తవ్య భవన్--3లో సెప్టెంబర్ 17న మంత్రిత్వ శాఖ కార్యదర్శి స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షిస్తూ, భాగస్వామ్య సంస్థలు ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని, స్వచ్ఛతా కార్యక్రమాలను మరింత ముమ్మరం చేయాలని సూచించారు.

# స్వచ్ఛత, పెండింగ్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

**స్పెషల్ క్యాంపెయిన్--6లో 90 శాతం ప్రజా ఫిర్యాదుల పరిష్కారం**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 19 (ట్రైనెట్ న్యూస్):**



కార్యాలయాల్లో స్వచ్ఛతను పెంపొందించడం, రికార్డుల నిర్వహణను మెరుగుపరచడం, పెండింగ్ అంశాలను పరిష్కరించడం లక్ష్యంగా కేంద్ర భూ వనరుల శాఖ స్పెషల్ క్యాంపెయిన్--6ను అమలు చేస్తోంది. శాఖ కార్యదర్శి పర్యవేక్షణలో ప్రతి వారం ఉన్నతాధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ నిర్ణీత గడువులో లక్ష్యాల సాధనకు చర్యలు చేపడుతోంది.ప్రచారంలో గుర్తించిన 12 పారిశుద్ధ్య కార్యక్రమాల్లో ఐదింటిని పూర్తి చేశారు. నిర్దేశిత లక్ష్యంలో 90 శాతం ప్రజా ఫిర్యాదులను పరిష్కరించారు. రికార్డుల నిర్వహణలో భాగంగా 1,280 భౌతిక ఫైళ్లలో 945, మొత్తం 501 ఈ--ఫైళ్లలో 242ను సమీక్షించారు. నిబంధనల మేరకు వాటిని భద్రపరచడం, తొలగించడం లేదా ముగించడం కోసం పరిశీలించారు. కార్యక్రమ పురోగతిని పరిపాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగానికి చెందిన ఎస్‌సీడీపీఎం పోర్టల్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నారు.
ఉద్యోగుల్లో అవగాహన పెంచేందుకు సెప్టెంబర్ 29న 'స్వచ్ఛత--జల సంరక్షణ' అంశంపై చర్చా కార్యక్రమం నిర్వహించారు. సెప్టెంబర్ 30న ఉద్యోగులకు యోగా కార్యక్రమంతోపాటు పారిశుద్ధ్య, హౌస్‌కీపింగ్ సిబ్బందికి సన్మానం చేశారు. అక్టోబర్ 1న న్యూఢిల్లీలోని స్కోప్ కాంప్లెక్స్ సమీపంలోని ప్రజా పార్కులో శ్రమదానం చేపట్టారు. అక్టోబర్ 1 నుంచి 15 వరకు స్వచ్ఛత పక్షోత్సవాలను నిర్వహించారు.
'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 2న ఇళ్ల వద్ద, పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటాలని అధికారులు, సిబ్బందిని ప్రోత్సహించారు. ఉద్యోగుల కోసం మరో యోగా కార్యక్రమం, మానసిక ఆరోగ్యంపై ఉపన్యాసం, చిత్రలేఖన పోటీలు నిర్వహించనున్నారు. పరిశుభ్రమైన, సమర్థమైన, ప్రజలకు వేగంగా స్పందించే కార్యాలయ వాతావరణాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు శాఖ తెలిపింది.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
మంగళవారం అక్టోబర్20, 2026
www.trinetnews.com

# విజయనగరం 47 వ డివిజన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిగా వెంపడాపు నారాయణరావు

### నామినేషన్ దాఖలు చేసి ప్రజా ఆమోదంతో గెలిచి కార్పొరేషన్ లో అడుగు పెడతానని వెల్లడి



ఊపిరి ఉన్నంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతా.... పార్టీ బలోపేతానికి కృషి చేస్తానంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 47వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి వేంపడాపు నారాయణరావు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రత్యర్థి పై భారీ మెజార్టీతో గెలిచి ఈ విజయాన్ని జగనన్నకు కానుకగా ఇస్తానంటూ ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నడుమ అంగరంగ వైభవంగా ర్యాలీగా తరలివచ్చి స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నమూనా పత్రాన్ని ఆదివారం మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ఆదేశాల మేరకు నామినేషన్ పత్రాన్ని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత అధికారులకు సమర్పించారు. అనంతరం అభ్యర్థి వెంపడా పు నారాయణరావు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఈ సీటు కేటాయించిన మాజీ మంత్రివర్యులు బొత్స సత్యనారాయణ కు, మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి కు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు, పార్టీ స్థాపించినప్పటి నుంచి ప్రజలకు సేవలు అందించామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతేకాకుండా కూటమి అభ్యర్థి ఎవరైనాప్పటికీ ప్రస్తుత గణాంకాల ప్రకారం భారీ ఓట్ల మెజార్టీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. రోజుకో పార్టీని మారుస్తూ గంటకొక అభ్యర్థిని తెరపైకి తీసుకువచ్చే దురుద్దేశం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి లేదని ఎద్దేవా చేశారు. ఊపిరి ఉన్నంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. పార్టీ తనకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతను ఇస్తానని, పార్టీ కార్యకర్తల ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతానని పేర్కొన్నారు. ప్రజల మద్దతు, పార్టీ కార్యకర్తలు కృషి తమ విజయానికి ప్రధాన బలం అని పేర్కొన్నారు. ఎన్నికల బరిలో అభ్యర్థులు ఎవరున్నా తమ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో వైఎస్ఆర్పిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# విజయనగరం 42 వ డివిజన్ కూటమి కార్పొరేటర్ అభ్యర్థిగా రౌతు సతీష్

### నామినేషన్ దాఖలు చేసి ప్రజా ఆమోదంతో గెలిచి కార్పొరేషన్ లో అడుగు పెడతానని వెల్లడి



ఊపిరి ఉన్నంతవరకు జనసేన పార్టీలోనే కొనసాగుతా.... పార్టీ బలోపేతానికి కృషి చేస్తానంటూ జనసేన పార్టీ( కూటమి) 42వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి రౌతు సతీష్ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రత్యర్థి పై భారీ మెజార్టీతో గెలిచి ఈ విజయాన్ని పవన్ అన్నకు కానుకగా ఇస్తానంటూ ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నడుమ అంగరంగ వైభవంగా ర్యాలీగా తరలివచ్చి స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నమూనా పత్రాన్ని ఆదివారం పాలవలస యశస్విని ఆదేశాల మేరకు నామినేషన్ పత్రాన్ని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత అధికారులకు సమర్పించారు. అనంతరం కూటమి అభ్యర్థి రౌతు సతీష్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఈ సీటు కేటాయించిన కూటమి నాయకులందరికీ ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు, పార్టీ స్థాపించినప్పటి నుంచి ప్రజలకు సేవలు అందించామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతేకాకుండా ప్రత్యర్థి అభ్యర్థి ఎవరైనాప్పటికీ ప్రస్తుత గణాంకాల ప్రకారం భారీ ఓట్ల మెజార్టీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఊపిరి ఉన్నంతవరకు జనసేన పార్టీలోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. పార్టీ తనకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ కూటమి ప్రభుత్వ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతను ఇస్తానని, పార్టీ కార్యకర్తల ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతానని పేర్కొన్నారు. ప్రజల మద్దతు, పార్టీ కార్యకర్తలు కృషి తమ విజయానికి ప్రధాన బలం అని పేర్కొన్నారు. ఎన్నికల బరిలో అభ్యర్థులు ఎవరున్నా తమ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలోకూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# విజయదశమి ప్రజల జీవితాల్లో విజయాలు, సుఖసంతోషాలు నింపాలి

### మాజీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, మోతె శోభన్ రెడ్డి ఆకాంక్ష



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, గ్రేటర్ హైదరాబాద్ నగర ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు గ్రేటర్ హైదరాబాద్ నగర మాజీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యుడు మోతె శోభన్ రెడ్డి విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను దేశవ్యాప్తంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని వారు పేర్కొన్నారు. ఈ పవిత్ర పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన ఆశలు, ఆనందాలు, సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. జగన్మాత దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖశాంతులతో వర్ధిల్లాలని ప్రార్థించారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధిస్తూ ప్రగతిపథంలో ముందుకు సాగాలని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు విస్తృతంగా కొనసాగాలని వారు ఆకాంక్షించారు. సమాజంలో శాంతి, సామరస్యం, ఐక్యత, సోదరభావం మరింత బలోపేతం కావాలని, ప్రజలందరూ పరస్పర ప్రేమాభిమానాలతో కలిసిమెలిసి జీవించాలని పిలుపునిచ్చారు.

దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని, ప్రతి ఒక్కరూ ధర్మం, న్యాయం, నిజాయితీ మార్గంలో పయనించాలని వారు సూచించారు. పండుగలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడంతోపాటు మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెబుతాయని పేర్కొన్నారు. ఈ విజయదశమి ప్రతి కుటుంబంలో ఆనందాన్ని నింపుతూ, ప్రజలందరికీ విజయాలు, శుభాలు కలిగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, హైదరాబాద్ నగర ప్రజలకు, తమను ఆదరిస్తున్న అభిమానులకు, శ్రేయోభిలాషులకు మరోసారి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని మోతె శ్రీలత శోభన్ రెడ్డి, మోతె శోభన్ రెడ్డి పేర్కొన్నారు.

# ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలి

### విజయదశమి సందర్భంగా శేరిగూడ సర్పంచ్ శారదా శంకరయ్య గౌడ్ శుభాకాంక్షలు






చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పండుగను ప్రజలంతా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని శేరిగూడెం గ్రామ సర్పంచ్ శారదా శంకరయ్య గౌడ్ ఆకాంక్షించారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామ ప్రజలకు, మహిళలకు, యువతకు, పెద్దలకు హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విజయదశమి పండుగ మనకు ధర్మం, న్యాయం, ధైర్యం, ఆత్మవిశ్వాసం వంటి విలువలను గుర్తుచేస్తుందని పేర్కొన్నారు. చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి దసరా పండుగ నిదర్శనమని తెలిపారు. ప్రతి ఒక్కరూ మంచి ఆలోచనలతో ముందుకు సాగుతూ, సమాజంలో ప్రేమాభిమానాలు, పరస్పర గౌరవం, ఐకమత్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.

దసరా పండుగ ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని, రైతులు, కూలీలు, వ్యాపారులు, ఉద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలకు మంచి జరగాలని కోరుకున్నారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరికీ మంచి రోజులు రావాలని, ప్రతి ఒక్కరి జీవితంలో విజయాలు చేకూరాలని ఆకాంక్షించారు.

పండుగల ద్వారా కుటుంబ బంధాలు మరింత బలపడటంతో పాటు, గ్రామ ప్రజల మధ్య సోదరభావం పెంపొందుతుందని పేర్కొన్నారు.

ఈ విజయదశమి ప్రతి ఇంటా వెలుగులు నింపాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరియాలని, శేరిగూడెం గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని సర్పంచ్ శారదా శంకరయ్య గౌడ్ ఆకాంక్షించారు. గ్రామపంచాయతీ తరుపున గ్రామ ప్రజలందరికీ, నిరంతరం ప్రజల పక్షాన నిలిచే 95 న్యూస్ తరుపున విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

# విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న బీఆర్ఎస్ నాయకుడు మంద జగన్

శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం విజయవాడలోని శ్రీ కనకదుర్గమ్మ ఆలయాన్ని బీఆర్ఎస్ నాయకుడు, ఉద్యమకారుడు, మాజీ వార్డు సభ్యుడు, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మంద జగన్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మంద జగన్ మాట్లాడుతూ.. 2028లో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరిపై కనకదుర్గమ్మ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో తౌటం సతీష్, దిండిగల శ్రీకాంత్, కాశి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# సఫిల్‌గూడలో బతుకమ్మ సంబరాల సందడి

### బతుకమ్మ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా మల్కాజిగిరి సీపీ సుమతి
### మహిళలతో కలిసి పండుగ సందడిలో పాల్గొన్న పోలీస్ కమిషనర్



మల్కాజిగిరి సఫిల్‌గూడలో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి.
ఈ వేడుకల్లో మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.
మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో సందడి చేస్తూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. రంగురంగుల తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు, మహిళల ఆటపాటలతో వేడుకలు కన్నులపండువగా సాగాయి.
తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో మహిళలు, యువతులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# మంద భవాని జగన్ అధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని అంబర్ నగర్‌లో మహిళలు ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.మంద భవాని జగన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మలను అందంగా అలంకరించి, సంప్రదాయబద్ధంగా పండుగను జరుపుకున్నారు.రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేశారు.తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అందరూ కలిసి జరుపుకోవడం ఆనందాన్ని కలిగించింది. ఈ కార్యక్రమంలో మంద రాజేశ్వరి, మంగ అనుష. రేణుక. రజిత.ఇంద్ర. శెట్టి రజిత. భాగ్యా.టిన.రాజమణి , మంద స్నేహిత , .తిరుమల సంధ్యరాణి తిరుమల మమత.ఇందిరా.శెట్టి రజినీ.కటకం రేణుక. కనుగుల అనూష.బోద భాగ్య. ఆనందాస్ సరస్వతి.మంగ అనూష..కనుగుల అనసూయ. ఇతరులు పాల్గొన్నారు

# నవరాత్రులు సమాజ ఐక్యతకు ప్రతీక

### ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి
### చటాన్ పల్లి దుర్గామాత మండపంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి





షాద్ నగర్ పట్టణంలోని చటాన్ పల్లిలో వెలిసిన దుర్గామాత మండపంలో శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు అన్న వితరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీనవీన్ కుమార్ రెడ్డి హాజరై, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ
కులమతాలకు అతీతంగా,వర్గ భేదాలు లేకుండా ప్రజలందరూ ఒకే చోట చేరి నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవడం మన సంస్కృతి గొప్పతనానికి నిదర్శనమని నవీన్ రెడ్డి కొనియాడారు.సమాజంలోని ప్రతీ కుటుంబం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వాణి పాండురంగ రెడ్డి,నందారం అశోక్ యాదవ్,నాయకులు దినేష్ సాగర్, వెంకటరెడ్డి,మల్లేష్ ముదిరాజ్, రాఘవేందర్ రెడ్డి,సాయి రెడ్డి, మహేష్ గౌడ్,విక్రమ్ రెడ్డి,పేపర్ శివ, వంశీ రెడ్డి,శశిధర్ రెడ్డి, నాని, చందు,కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
మంగళవారం అక్టోబర్20, 2026
www.trinetnews.com

# పండుగలు ఆనందంగా జరుపుకోండి.. భద్రతను మరువొద్దు!

**షాద్‌నగర్ ప్రజలకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపిన పోలీసులు**

**ఇళ్లకు తాళాలు వేసి ఊళ్లకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలి.. మహిళలు బంగారు ఆభరణాల విషయంలో జాగ్రత్తలు పాటించాలి**




షాద్‌నగర్: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ, విజయానికి ప్రతీక అయిన విజయదశమి పండుగలను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని షాద్‌నగర్ పోలీసులు కోరారు. పండుగల సందర్భంగా ప్రజలందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ, పండుగ సంబరాల వేళ వ్యక్తిగత భద్రతతో పాటు ఇంటి భద్రతపైనా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

బతుకమ్మ వేడుకలు, దసరా ఉత్సవాలు, శోభాయాత్రల సందర్భంగా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. పండుగను సంతోషంగా జరుపుకోవడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

**ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలి**

దసరా సెలవుల సందర్భంగా చాలామంది తమ స్వగ్రామాలకు, బంధువుల ఇళ్లకు వెళ్లడం సాధారణమని పోలీసులు పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో ఇళ్లకు తాళాలు వేసి ఎక్కువ రోజుల పాటు బయట ఉండేవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంట్లో ఉన్న నగదు, బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులను వీలైనంతవరకు తమతో పాటు తీసుకెళ్లాలని లేదా భద్రమైన ప్రదేశంలో ఉంచాలని కోరారు.

ఇంటికి తాళం వేసి వెళ్లేటప్పుడు ఇంట్లో ఎవరూ లేరనే విషయం దొంగలకు సులభంగా తెలిసేలా వ్యవహరించకూడదని సూచించారు. బయటకు స్పష్టంగా కనిపించేలా తాళాలు వేయడం, ఇంట్లో విలువైన వస్తువులను నిర్లక్ష్యంగా ఉంచడం వంటి వాటి విషయంలో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఇంటి భద్రతకు సంబంధించిన ఏర్పాట్లు ముందుగానే చేసుకోవాలని, అవసరమైతే నమ్మకమైన పొరుగువారికి సమాచారం అందించాలని సూచించారు.

**మహిళలు బంగారు ఆభరణాల విషయంలో జాగ్రత్త**

బతుకమ్మ వేడుకలు, దసరా ఉత్సవాలు, శోభాయాత్రల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని పోలీసులు గుర్తుచేశారు. రద్దీగా ఉండే ప్రాంతాల్లో బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని కోరారు.

గతంలో కొన్ని కార్యక్రమాల అనంతరం ఆభరణాలు కనిపించడం లేదంటూ ఫిర్యాదులు వచ్చిన సందర్భాలను దృష్టిలో ఉంచుకుని మహిళలు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అవసరానికి మించి ఖరీదైన ఆభరణాలు ధరించకుండా ఉండటం, రద్దీ ప్రాంతాల్లో తమ వస్తువులను జాగ్రత్తగా చూసుకోవడం, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసుల దృష్టికి తీసుకురావడం మంచిదని తెలిపారు.

**ప్రజల సహకారంతో ప్రశాంతంగా పండుగలు**

పండుగల సమయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని, అనుమానాస్పద కదలికలు కనిపించినా, ఏదైనా వస్తువు పోయినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. పండుగల ఆనందానికి భద్రత తోడైతేనే వేడుకలు మరింత సంతోషంగా సాగుతాయని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ తరఫున, 95 న్యూస్ వార్త తరఫున షాద్‌నగర్ పట్టణం, పరిసర ప్రాంతాల ప్రజలందరికీ బతుకమ్మ, విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఇంట్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఐకమత్యంతో ఉండాలని ఆకాంక్షించారు

# ప్రజల జీవితాల్లో విజయదశమి వెలుగులు నిండాలి

**నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు రోమియో రమేష్ దసరా శుభాకాంక్షలు**

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్: విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పర్వదినాన్ని ప్రజలందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలని రంగారెడ్డి జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు రోమియో రమేష్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ దసరా, శరన్నవరాత్రి ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా రోమియో రమేష్ మాట్లాడుతూ.. తెలుగు సంస్కృతి, సంప్రదాయాల్లో దసరా పండుగకు విశిష్టమైన స్థానం ఉందని పేర్కొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమిని జరుపుకుంటామని తెలిపారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ప్రజలందరూ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కోరారు.




శరన్నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించడం మన సంప్రదాయమని, అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. విజయదశమి రోజున జమ్మిచెట్టును పూజించడం, శమీ పూజ నిర్వహించడం మన సంస్కృతిలో ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయని వివరించారు. ప్రతి కుటుంబంలో సంతోషాలు



వెల్లివిరియాలి.. ప్రతి ఇంటా విజయాలు సిద్ధించాలి అని ఆకాంక్షిస్తూ, వ్యాపారులు, వృత్తిదారులు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని రోమియో రమేష్ కోరారు. దసరా పండుగ ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని మరింత పెంపొందించాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, విజయాలు, సంతోషాల వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు.

# షాద్‌నగర్‌లో ఘనంగా మోక్ష ఈవీ మోటార్స్ లక్కీ డ్రా...

# రూ. వెయ్యికే ఎలక్ట్రిక్ స్కూటీ గెలుచుకున్న అన్విక

**దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని ఉత్సాహంగా లక్కీ డ్రా కార్యక్రమం విజేతలకు బహుమతులు అందజేసిన సీనియర్ జర్నలిస్ట్ కెపీ**

షాద్‌నగర్ పట్టణంలోని పరిగి రోడ్డులో కొలువుదీరిన ఎంజీ1 మోక్ష ఈవీ మోటార్స్ షోరూంలో దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన లక్కీ డ్రా కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా ముగిసింది. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ కెపీ తన చేతుల మీదుగా లక్కీ డ్రా తీసి విజేతలను ప్రకటించారు.

కార్యక్రమంలో భాగంగా తీసిన లక్కీ డ్రాలో వినియోగదారులు అదృష్టాన్ని పరీక్షించుకోగా.. బీరప్ప కాలనీకి చెందిన అన్విక ప్రవీణ్ కేవలం వెయ్యి రూపాయలకే అత్యాధునిక ఎలక్ట్రిక్ స్కూటీని సొంతం చేసుకుని మొదటి బహుమతి విజేతగా నిలిచారు. ఇక, రెండో బహుమతిగా వీర్లపల్లికి చెందిన హర్షిని డ్రై క్లీనింగ్ షాప్ వారికి ఆకర్షణీయమైన డిన్నర్ సెట్ దక్కగా.. మూడో బహుమతిని చించోడు వాసి ఎం.డి. మోసిన్ మహ్మద్



ప్రెజర్ కుక్కర్ రూపంలో గెలుచుకున్నారు.

ఈ సందర్భంగా మోక్ష ఈవీ మోటార్స్ సంస్థ యాజమాన్యంలో ఒకరైన శ్రీధర్ మాట్లాడుతూ.. నాణ్యత, అత్యుత్తమ మన్నికతో కూడిన తమ ఎలక్ట్రిక్ స్కూటర్లు షాద్‌నగర్ ప్రాంతంలోని వినియోగదారులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. మెరుగైన మైలేజీని అందించడంతో పాటు అత్యంత తక్కువ ధరలో అందుబాటులో ఉండటం ద్వారా సామాన్యులకు సైతం ఎలక్ట్రిక్ వాహనాల ప్రయోజనాలు చేకూరుతున్నాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

ముఖ్యఅతిథిగా హాజరైన సీనియర్ జర్నలిస్ట్ కె.పీ. మాట్లాడుతూ.. షోరూం ప్రారంభించిన అతి తక్కువ



కాలంలోనే గణనీయమైన సంఖ్యలో ఎలక్ట్రిక్ స్కూటర్లను విక్రయించడం ద్వారా ప్రజల నమ్మకాన్ని చూరగొనడం అభినందనీయమన్నారు. దసరా పండుగ వేళ వినియోగదారులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఇలాంటి వినూత్న లక్కీ డ్రా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. అనంతరం లక్కీ డ్రాలో గెలుపొందిన విజేతలకు స్వయంగా బహుమతులు అందజేసి ఘనంగా దసరా శుభాకాంక్షలు తెలిపారు. వినియోగదారుల విశ్వాసమే ఊపిరిగా ముందుకు సాగుతున్న మోక్ష ఈవీ మోటార్స్ యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

# సంప్రదాయాలకు ప్రతీకగా దేవీ నవరాత్రులు..

**బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ భక్తి పారవశ్యంలో లింగారెడ్డిగూడ దుర్గామాత మండపం.. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రవీందర్ యాదవ్**



ఫరూఖ్‌నగర్ మండలం లింగారెడ్డిగూడ గ్రామంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు భక్తుల కోలాహలం మధ్య కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ గ్రామంలోని దుర్గామాత మండపాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు సమర్పించారు. వేదమంత్రాలు, భక్తుల జయజయధ్వానాల మధ్య ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా గ్రామ ప్రజల జీవితాల్లో సంతోషం, శాంతి వెల్లివిరియాలని, రైతులకు ప్రకృతి అనుకూలించి పంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని ప్రార్థించారు. పండుగలు, పూజా కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, స్థానిక మాజీ సర్పంచ్, ఎంపీటీసీ బిశ్వ మాధవి రామకృష్ణ, సర్పంచ్ గీత వీరేశం, కౌన్సిలర్లు శారద శేఖర్, వసంత శ్రీనివాస్, మాజీ సర్పంచ్ నర్సింలు గౌడ్, మాజీ కౌన్సిలర్ జూపల్లి శంకర్, నాయకులు రవి యాదవ్, నందిగామ శ్రీనివాస్, మల్లేష్ యాదవ్, గోద లక్ష్మయ్య యాదవ్, బుచ్చి రెడ్డి, లింగారెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, శశాంక్ గౌడ్, గణేష్, యాదయ్య, విఠలయ్య, షాబాద్ మల్లేష్, ప్రతాప్ రెడ్డి, చందు, రవి, మహేష్, బలరాం, లక్ష్మయ్య, అంజయ్య, జగన్, నాగేష్, నర్సింలు తదితరులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# దేవి శరన్నవరాత్రుల ప్రత్యేక పూజలు చేసి న యూత్ సభ్యులు



శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చేగుంట మండలం కిష్టాపూర్ గ్రామంలో ఈరోజు నవమి శ్రీ మహిషాసుర మర్దిని (సిద్ధి ధాత్రి)అవతారం సందర్భంగా శ్రీ దుర్గా భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోమాత పూజ గణపతి,నవగ్రహ రుద్ర,శ్రీ లక్ష్మీ సహిత దుర్గాదేవి హోమము నిర్వహించడం జరిగింది దేశ ప్రజల దృశ్య రాబోయే కాలం ఎలినో కఠినంగా మారబోతున్న నేపథ్యంలో ఆ జగన్మాత కి చండి హోమం పురోహితులు రాఘవ శర్మ సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భవాని మాలా దారణ భక్తులు నాయిని రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు

## జై భజరంగ్‌దళ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు.. చివరి రోజు ప్రత్యేక హోమం

సికింద్రాబాద్ బాబూజీనగర్ సవరాల బస్తీలో శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని జై భజరంగ్‌దళ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. వరాహి కన్స్ట్రక్షన్స్ బిల్డర్ సాయి కృష్ణ నేతృత్వంలో, ఆయన కుటుంబ సభ్యుల భాగస్వామ్యంతో ఉత్సవాల చివరి రోజు ప్రత్యేక హోమ



కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ తెల్లవారుజామున 4 గంటలకు హోమ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. చివరి రోజు నిర్వహించిన ప్రత్యేక హోమంలో సాయి కృష్ణ కుటుంబ సభ్యులు, అసోసియేషన్ సభ్యులు, స్థానిక భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

భక్తి, సేవాభావంతో నిర్వహించిన ఈ నవరాత్రి ఉత్సవాల్లో స్థానిక ప్రజలు, భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు విద్యార్థులకు సహాయం, అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## అనంతసాగర్ గ్రామంలో అంగరంగ వైభావంగా సద్దుల బతుకమ్మ సంబరాలు





చేగుంట మండలంలోని అనంతసాగర్ మరియు పలు గ్రామాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. గ్రామ గ్రామాన ప్రధాన కూడళ్లలో, గ్రామ పంచాయతీ వద్ద బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. మహిళలు అందంగా తయారైన బతుకమ్మ పూలను పొదుతూ ఆటలాడారు. ఆట పాటలతో భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించిన అనంతరం గ్రామ ఉత్తర చెరువుల వద్ద బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఆయా గ్రామాల్లో బతుకమ్మ ఏర్పాట్లను చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

# దసరా పండుగ సందర్భంగా వైన్ షాపుల నిర్వహణపై సూచనలు ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

నాంపల్లి మండల కేంద్రంలో దసరా పండుగ సందర్భంగా వైన్ షాపుల నిర్వహణ సమయాలపై గౌరవ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి ఆదేశాల మేరకు సంబంధిత వైన్ షాపుల యజమానులకు అధికారులకు సూచనలు చేసినట్లు సమాచారం. మండల కేంద్రంలోని వైన్ షాపులు ఉదయం 10 గంటల నుంచి తెరవడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిసింది. అయితే వైన్ షాపుల నిర్వహణ సంబంధిత ఎక్సైజ్ శాఖ నిబంధనలు అధికారిక అనుమతులకు లోబడి ఉండాలి.



### పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

దసరా పండుగ అనేది చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక. ఈ పర్వదినాన్ని ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలి.పండుగ వేళ సరదా కోసం చేసే చిన్నపాటి నిర్లక్ష్యం కూడా కుటుంబాల్లో విషాదాన్ని నింపే ప్రమాదం ఉందని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. ముఖ్యంగా మద్యం సేవించే విషయంలో సంయమనం పాటిస్తూ కుటుంబ సభ్యులు స్నేహితులు తోటి ప్రజల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి.

పండుగ సందర్భంగా ప్రజలు తమ ఆరోగ్యాన్ని కుటుంబ భద్రతను దృష్టిలో ఉంచుకుని వ్యవహరించాలి.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.అందువల్ల మద్యం సేవించిన వ్యక్తులు ద్విచక్ర వాహనాలు కార్లు లేదా ఇతర వాహనాలు నడపకూడదు. ప్రయాణం తప్పనిసరి అయితే మద్యం సేవించని డ్రైవర్ సహాయం తీసుకోవాలి లేదా ప్రత్యామ్నాయ రవాణా సదుపాయాలను వినియోగించుకోవాలి.

### ప్రజలు తప్పనిసరిగా పాటించాల్సిన జాగ్రత్తలు

దసరా పండుగనుచేస్తున్నారని పురస్కరించుకుని ప్రజలు కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు పాటించాలి. మద్యం సేవించి బహిరంగ ప్రదేశాల్లో గొడవలకు దిగడం ఇతరులను ఇబ్బందులకు గురిచేయడం శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం వంటి చర్యలకు దూరంగా ఉండాలి. కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతూ గ్రామంలో ప్రశాంత వాతావరణం కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి.

మద్యం సేవించే వారు తమ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకోవాలి. మద్యం సేవించకపోవడమే ఆరోగ్యానికి కుటుంబ శ్రేయస్సుకు మంచిది. మద్యం సేవించిన తర్వాత ఈత కొట్టడం చెరువులు లేదా బావుల సమీపంలోకి వెళ్లడం ప్రమాదకరమైన పనులు చేయడం వంటివి చేయకూడదు. చిన్నపిల్లలను మద్యం సేవించే ప్రదేశాలకు దూరంగా ఉంచాలి. మహిళలు వృద్ధులు పిల్లల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి.

### యువత బాధ్యతగా వ్యవహరించాలి

పండుగ సమయంలో యువత అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. వేగంగా వాహనాలు నడపడం నిర్లక్ష్యంగా ప్రయాణించడం మద్యం మత్తులో వాహనాలు నడపడం ఇతరులతో వాగ్వాదాలకు దిగడం వంటి చర్యలకు దూరంగా ఉండాలి. రహదారులపై ప్రయాణించే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. ఇతరుల ప్రాణాలకు ప్రమాదం కలిగించే పనులు చేయకుండా అప్రమత్తంగా ఉండాలి.

వైన్ షాపుల వద్ద రద్దీ ఏర్పడినప్పుడు క్రమశిక్షణ పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకూడదు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరిగినా లేదా శాంతిభద్రతలకు సంబంధించిన సమస్యలు తలెత్తినా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలి.

పండుగ ఆనందం ప్రతి కుటుంబంలో వెలుగులు నింపాలి

దసరా పండుగ అనేది ఆనందం ఐకమత్యం విజయానికి ప్రతీక. ఈ పండుగను ప్రతి ఒక్కరూ బాధ్యతతో జరుపుకుంటే గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొంటుంది.మద్యం కారణంగా కుటుంబాల్లో గొడవలు ఆర్థిక ఇబ్బందులు రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. పండుగ ఆనందం కొన్ని గంటలకే పరిమితం కాకుండా ప్రతి కుటుంబంలో శాశ్వత సంతోషాన్ని నింపేలా వ్యవహరించాలి.

### ప్రజలందరికీ విజ్ఞప్తి:

దసరా పండుగను సురక్షితంగా ప్రశాంతంగా బాధ్యతాయుతంగా జరుపుకుందాం.మద్యం సేవించి వాహనాలు నడపవద్దు. మీ ప్రాణాలను కాపాడుకోవడంతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా రక్షణ కల్పించండి.పండుగ వేళ ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలి ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలి నాంపల్లి మండలంలో శాంతిభద్రతలు కాపాడేందుకు ప్రజలందరూ సహకరించాలి.

### గమనిక:

వైన్ షాపులు ఉదయం 10 గంటల నుంచి తెరవాలనే

# నాంపల్లి మండల ప్రజలందరికీ విజయదశమి దసరా శుభాకాంక్షలు

- ప్రతి ఇంటా సంతోషాలు వెల్లివిరియాలి ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు నిండాలి: కత్తి రవీందర్ రెడ్డి

నాంపల్లి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలందరికీ నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి విజయదశమి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.



దసరా పండుగ మనకు ధర్మం న్యాయం సత్యం ఎప్పటికైనా విజయం సాధిస్తాయనే గొప్ప సందేశాన్ని అందిస్తుందని పేర్కొన్నారు.ఈ పర్వదినం ప్రతి ఒక్కరిలో నూతన ఉత్సాహాన్ని ఆత్మవిశ్వాసాన్ని నింపాలని ప్రజలు పరస్పర ప్రేమాభిమానాలతో సోదరభావంతో కలిసి మెలిసి జీవించాలని ఆకాంక్షించారు.నాంపల్లి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు కులమతాలకు అతీతంగా ఐకమత్యంతో ఉంటూ గ్రామాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. పండుగలు మన సంప్రదాయాలకు సంస్కృతికి ప్రతీకలని కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో కలిసి ఆనందంగా పండుగను జరుపుకోవాలని సూచించారు.

ఈ విజయదశమి ప్రతి రైతు కుటుంబానికి సిరిసంపదలను అందించాలని యువతకు ఉజ్వల భవిష్యత్తు కల్పించాలని మహిళలకు సంతోషాన్ని ప్రతి పేద కుటుంబానికి అభివృద్ధి అవకాశాలను తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.ప్రజలందరి జీవితాల్లో ఎదురయ్యే కష్టాలు తొలగిపోయి కొత్త ఆశలు ఆశయాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.నాంపల్లి మండల ప్రజల ఆశీస్సులతో సహకారంతో ప్రజాసేవకు నిరంతరం కృషి చేస్తానని పేర్కొంటూ మండలంలోని ప్రతి గ్రామానికి ప్రతి కుటుంబానికి చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రజలందరికీ మరోసారి విజయదశమి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

చెడుపై మంచి విజయం సాధించిన ఈ విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలను ఆనందాలను నింపాలి. ప్రతి ఇంటా సిరిసంపదలు వెల్లివిరియాలి. నాంపల్లి మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి అని కత్తి రవీందర్ రెడ్డి ఆకాంక్షించారు.

# సద్దుల బతుకమ్మ నిమజ్జనంలో మహిళలకు అండగా నిలిచిన మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్

- అర్ధరాత్రి 12 గంటల వరకు విధుల్లోనే. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు
- సర్ సిల్క్ కాలనీ చింతగూడ వాగు వద్ద స్వయంగా బతుకమ్మల నిమజ్జనం పర్యవేక్షణ - ప్రజల మన్ననలు పొందిన శంకర్



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు కాగజ్ నగర్ పట్టణంలో భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా సర్ సిల్క్ కాలనీ చింతగూడ వాగు వద్ద బతుకమ్మల నిమజ్జనానికి వచ్చే మహిళలు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టి, అర్ధరాత్రి 12 గంటల వరకు దగ్గరుండి విధులు నిర్వహించిన మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్ ప్రత్యేక ప్రశంసలు అందుకున్నారు.

### విధి నిర్వహణలో అంకితభావం. ప్రజా సేవలో ముందడుగు

సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా సర్ సిల్క్ కాలనీ చింతగూడ వాగు వద్దకు పెద్ద సంఖ్యలో మహిళలు తమ బతుకమ్మలతో తరలివచ్చారు. ఈ నేపథ్యంలో నిమజ్జన ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ ఇబ్బందులు తలెత్తకుండా, మహిళలు సౌకర్యవంతంగా బతుకమ్మలను నిమజ్జనం చేసుకునేలా శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. నిమజ్జన ప్రాంతంలో అవసరమైన లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు, ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో కీలక పాత్ర పోషించారు.

కేవలం ఏర్పాట్లు చేసి బాధ్యతలు ముగించకుండా, నిమజ్జనం పూర్తయ్యే వరకు స్వయంగా అక్కడే ఉండి పరిస్థితులను పర్యవేక్షించడం ఆయన విధి నిర్వహణలోని నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది. మహిళలు బతుకమ్మలను తీసుకువచ్చి నిమజ్జనం చేసే సమయంలో దగ్గరుండి సహకరిస్తూ, ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. రాత్రి సమయం అయినప్పటికీ అలసటను లెక్కచేయకుండా అర్ధరాత్రి 12 గంటల వరకు విధుల్లో కొనసాగుతూ తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించారు.

చీకటిని పారద్రోలిన వెలుగులు. మహిళలకు సౌకర్యవంతమైన నిమజ్జనం

బతుకమ్మ నిమజ్జనం కోసం చింతగూడ వాగు వద్దకు వచ్చిన మహిళలకు రాత్రి వేళ ఇబ్బందులు కలగకుండా లైటింగ్‌తో పాటు అవసరమైన ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించడం అందరి ప్రశంసలు అందుకుంది. వాగు పరిసరాల్లో వెలుగులు, సక్రమమైన ఏర్పాట్లు ఉండటంతో మహిళలు తమ బతుకమ్మలను సౌకర్యవంతంగా నిమజ్జనం చేసుకున్నారు. పండుగ వాతావరణంలో భక్తిశ్రద్ధలతో వచ్చిన మహిళలకు సహకరిస్తూ, నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా శంకర్ కృషి చేశారు.

పేరు కోసం కాదు.ప్రజల సౌకర్యమే లక్ష్యంగా

ప్రజా సేవ అంటే కేవలం కార్యాలయానికి పరిమితం కావడం కాదని, ప్రజలకు అవసరమైన సమయంలో అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించడమే నిజమైన సేవ అని శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్ తన పనితీరుతో చాటిచెప్పారు. పండుగ వేళ కుటుంబాలతో, పిల్లలతో బతుకమ్మ నిమజ్జనానికి వచ్చే మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్వయంగా పర్యవేక్షించడం ఆయన అంకితభావాన్ని ప్రతిబింబించింది. రాత్రి వేళ సైతం విధులను విస్మరించకుండా, చివరి వరకు అక్కడే ఉండి నిమజ్జన కార్యక్రమాలను పర్యవేక్షించడంతో స్థానిక ప్రజలు ఆయన సేవలను అభినందించారు. అధికారిగా తన బాధ్యతను నిర్వర్తించడమే కాకుండా, ప్రజలకు అందుబాటులో ఉంటూ సహకరించిన తీరు అందరి దృష్టిని ఆకర్షించింది.

శంకర్ సేవలకు ప్రజల కృతజ్ఞతలు

చింతగూడ వాగు వద్ద లైటింగ్‌తో పాటు అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉండటం, మహిళలకు నిమజ్జన సమయంలో ఇబ్బందులు ఎదురుకాకుండా శంకర్ స్వయంగా పర్యవేక్షించడం పట్ల స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. పండుగను ప్రశాంతంగా, సౌకర్యవంతంగా జరుపుకునేలా సహకరించిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్ కు మహిళలు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజల సంతోషమే తన విధి నిర్వహణకు గుర్తింపుగా భావిస్తూ, అర్ధరాత్రి వరకు సేవలందించిన శంకర్ కృషి అభినందనీయం. సద్దుల బతుకమ్మ నిమజ్జన వేళ చింతగూడ వాగు వద్ద ఆయన చూపిన అంకితభావం, బాధ్యతాయుతమైన పనితీరు ప్రజల మన్ననలు పొందింది. పండుగ వేళ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనిచేసే సిబ్బంది సేవలు సమాజానికి ఎంతో అవసరం. ప్రజా సేవలో నిబద్ధతకు, బాధ్యతాయుతమైన విధి నిర్వహణకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్ కృషి ఒక మంచి ఉదాహరణగా నిలిచింది.

# వైకుంఠ రథాన్ని ప్రారంబిస్తున ..మాజి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్.



తలకొండపల్లి మండల కేంద్రంలో మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహా. తన సొంత నిధులు వెచ్చించి.. గ్రామానికి వైకుంఠ రథాన్ని అందించారు.. ఈ వైకుంఠ రథాన్ని రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్. చేతుల మీదుగా ప్రారంభించి గ్రామానికి అంకితం చేశారు..ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్,ఉప సర్పంచ్ కోటీశ్వర్.. వివిధ పార్టీల నాయకులు.. యువకులు తదితరులు పాల్గొన్నారు...

# చల్లవానికుంటలో ఐమాక్స్ లైట్ ఏర్పాటు

- గ్రామ సర్పంచ్ చందు నాయక్ ఆధ్వర్యంలో గ్రామానికి మరో సౌకర్యం





చల్లవానికుంట గ్రామంలో ఐమాక్స్ లైట్ ఏర్పాటు చేయడం జరిగింది.గ్రామ ప్రజలకు మెరుగైన విద్యుత్ వెలుగుల సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో గ్రామ పంచాయతీ సర్పంచ్ చందు నాయక్ ఆధ్వర్యంలో ఈ ఏర్పాటు చేపట్టారు.గ్రామంలో రాత్రి వేళల్లో వెలుతురు అందుబాటులో ఉండటంతో ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని రాకపోకలకు ఇబ్బందులు తగ్గుతాయని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ఈ లైట్ ఏర్పాటు చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతూ ప్రజలకు అవసరమైన సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని సర్పంచ్ చందు నాయక్ తెలిపారు

# పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం..

విద్యాబుద్ధులు నేర్పిన గురువులు బాల్యాన్ని అందంగా మలిచిన స్నేహితులు జీవితానికి పునాది వేసిన పాఠశాల ప్రాంగణం ఇలా ఎన్నో మధుర జ్ఞాపకాలను మరోసారి నెమరు వేసుకుంటూ పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా కలుసుకున్నారు,మండల పరిధిలోని శ్రీ విద్యానికేతన్ హైస్కూల్ లో 2009-2010 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ అపూర్వ సమ్మేళనాన్ని నిర్వహించారు,ఇట్టి సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయుల ను ఘనంగా సన్మానించి వారి పట్ల తమకున్న గౌరవాభి మానాలను చాటుకున్నారు,విద్యార్థుల జీవితాలను తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని వారు అందించే విద్యా బోధనతో పాటు క్రమశిక్షణ నైతిక విలువలు సమాజం పట్ల బాధ్యత వంటి అంశాలు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తాయని ఇట్టి సందర్భంగా గుర్తు చేసుకున్నారు,ఇట్టి సందర్భంగా ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు రామకిష్ణ రెడ్డి,ఇంద్రారెడ్డి,సైదిరెడ్డి,కొండల్,శ్రీనివాస్,చంద్రశేఖర్,శేఖర్, ఆది నారాయణ, చంద్రకళ లు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులందరూ 16 సంవత్సరాల తర్వాత ఒకచోట చేరి ఆత్మీయ అపూర్వ సమ్మేళనం నిర్వహించుకోవడం ఆనందకరంగా ఉందని తాము విద్యా బోధన చేసిన విద్యార్థులు జీవితంలో ఎదుగుతూ తమను గుర్తుంచుకొని గౌరవించడం ఉపాధ్యాయులుగా ఎంతో సంతృప్తినిచ్చిందని



విద్యార్థులు ఏ రంగంలో ఉన్న క్రమశిక్షణ నిజాయితీ కష్టపడే తత్వాన్ని అలవర్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఇట్టి కార్యక్రమంలో ఫర్జానా,లలిత,సుస్మిత,నాగలక్ష్మి,శ్రావణి,శిరీష,భవాని,మౌనిక ,పుష్పలత,లక్ష్మి ప్రియ,రాజశేఖర్ రెడ్డి,డి శ్రీకాంత్,విచ్చిరెడ్డి,సంజీవరెడ్డి,సి హెచ్ శ్రీకాంత్,రమేష్,వినయ్,మహేష్,సందీప్,ధనుంజయ్,సాగర్, సతీష్,సుధాకర్,కోటేష్,జానీమియా,రమేష్ పాతులోతు,సురేష్,మల్లయ్య,పూర్ణ,ఖాసీం,సంతోష్,అశోక్ రెడ్డి,నవీన్,వెంకటేష్,బాలకృష్ణ పాల్గొన్నారు.

# పల్లె ప్రగతే లక్ష్యంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అడుగులు..

**•కోనాపూర్ గ్రామంలో సొంత నిధులతో రెండు హైమాస్ట్ లైట్ల ఏర్పాటు.**

ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు.

ఆమనగల్ మండలం కోనాపూర్

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యమిస్తూ

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డ టాస్క్ సి ఓ ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తనవంతు సహకారాన్ని అందిస్తున్నారు..

ఈ క్రమంలో

. కోనాపూర్ గ్రామంలో తన సొంత నిధులతో రెండు హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేసి గ్రామ సర్పంచ్ మరియు పాలక వర్గం చేతుల మీదుగా ప్రారంభించారు..

గ్రామంలోని ప్రజలకు రాత్రివేళల్లో మెరుగైన వెలుతురు సౌకర్యం అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ హైమాస్ట్ లైట్లు స్థానికంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి.. గ్రామంలోని ప్రధాన కూడళ్లు, ప్రజలు రాకపోకలు సాగించే ప్రాంతాల్లో వెలుతురు సౌకర్యం మెరుగుపడటంతో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం అందుబాటులోకి రానుంది..

గ్రామీణ ప్రాంతాల్లో

ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన సహకారం అందించడంలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు..

ఈ సందర్భంగా

సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. మాట్లాడుతూ

మేము ఐక్యత

ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా గత ఐదు సంవత్సరాలుగా 300 పైగా గ్రామాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని,అన్ని రంగాలలో కూడా ప్రజలకు అండగా ఉండేందుకు ప్రయత్నిస్తున్నామని,

అందులో భాగంగానే ఐక్యత గ్రామీణాభివృద్ధి అనే కార్యక్రమం ద్వారా ముందుకు వెళ్తున్నామని,

.గ్రామాల అభివృద్ధి

అనేది కేవలం మాటలకే పరిమితం కాకూడదు.. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను గుర్తించి, వాటిని అందుబాటులోకి తీసుకురావడమే నిజమైన అభివృద్ధి.. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు మెరుగైన



సౌకర్యాలు కల్పించి, వారి దైనందిన జీవితాన్ని మరింత సులభతరం చేయడం మనందరి బాధ్యత..కోనాపూర్ గ్రామంలో

రెండు హైమాస్ట్ లైట్ల ఏర్పాటు ద్వారా రాత్రివేళల్లో వెలుతురు సౌకర్యం మెరుగుపడుతుంది.. ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ఎంతో సంతృప్తినిస్తుంది.. గ్రామాల అభివృద్ధికి ప్రజల అవసరాలను గుర్తించడం, వారికి అందుబాటులో ఉంటూ సాధ్యమైనంత సహకారం అందించడం ఎంతో ముఖ్యం.ప్రతి గ్రామం అభివృద్ధి

చెందాలి.. ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రావాలి.. అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ చేరాలన్నదే నా ఆకాంక్ష..ప్రజలకు అవసరమైన పనుల్లో నా వంతు సహకారం ఎల్లప్పుడూ అందించేందుకు కృషి చేస్తాను" అని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు..

గ్రామస్థులు మాట్లాడుతూ

మా కోనాపూర్ గ్రామంలో ప్రజల కోరిక మేరకు వెంటనే స్పందించి ఇచ్చిన హామీ మేరకు రెండు హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడం పట్ల చాలా సంతోషంగా ఉందని, రాత్రివేళల్లో గ్రామంలోని ఆయా ప్రాంతాల్లో వెలుతురు సౌకర్యం మెరుగుపడటం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గ్రామ అవసరాలను

గుర్తించి, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలకు సొంత నిధులతో సహకారం అందించడం అభినందనీయమని పేర్కొంటూ, కోనాపూర్ గ్రామం తరఫున సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. కృతజ్ఞతలు తెలిపారు.. భవిష్యత్తులోనూ ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగి గ్రామం మరింత ప్రగతి సాధించాలని ఆకాంక్షించారు..

ప్రజల అవసరాలకు స్పందిస్తూ.. గ్రామాభివృద్ధే లక్ష్యంగా..గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన ప్రాథమిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యమిస్తూ ఐక్యత ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాలు స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తున్నాయి..కోనాపూర్ గ్రామంలో రెండు హైమాస్ట్ లైట్ల ఏర్పాటు ప్రజల అవసరాలకు స్పందిస్తూ గ్రామాభివృద్ధికి తోడ్పడే మరో గొప్ప కార్యక్రమంగా నిలిచింది..ప్రజల అవసరాలను గుర్తించడం.. సమస్యల పరిష్కారానికి కృషి చేయడం.. గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావడం.. అనే లక్ష్యంతో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. అందిస్తున్న సహకారం పట్ల కోనాపూర్ గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తు,గ్రామానికి సుంకిరెడ్డి . అందించిన సహకారానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలియజేశారు..

అనంతరం

గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గాదేవి రూపంలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి,అమ్మవారి కృపాకటాక్షలు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేశారు..

ఈ కార్యక్రమంలో..

సర్పంచ్ శ్రీలత సైదులు,వార్డు సభ్యులు శివకృష్ణ,స్థానిక నాయకులు గుండమోని శివకుమార్,కంబాలపల్లి రవి,మహేష్, జంగయ్య,మల్లేష్,సాయిరెడ్డి, అనిల్,విజయ్,మహేష్,గొడుగు విజయ్ కుమార్,కిరణ్ కుమార్, శ్రీనివాస్,తిరుగలపల్లి మహేష్, ఉరడి మహేష్,కంబాలపల్లి జగన్,నర్రా కృష్ణ,గుండెమోని కుమార్,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# రుద్రేశ్వరి సన్నిధిలో మహా సుదర్శన

**•నాయిని రాజేందర్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో మహా పూర్ణాహుతి**

చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో శ్రీ రుద్రేశ్వరి దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు తొమ్మిదో రోజైన మహర్నవమి సందర్భంగా సోమవారం వైభవంగా జరిగాయి.అమ్మవారిని మహిషాసురమర్దినిగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. చీర, సారె సమర్పణతో పాటు వివిధ హోమాలు, మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.ఉదయం 5 గంటలకు ప్రభాత సేవ, మంగళవాయిద్య సేవతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. కల్పోక్త విధానంలో మహర్నవమి నిత్యాహ్నికం, చతుస్నానార్చన, మహర్నవమి కృత్యం, వసంతోత్సవం, చతుష్షష్టి ఉపచార పూజలు నిర్వహించారు. అనంతరం గంధోదకం, గులాబీ పూలతో అమ్మవారిని అర్చించి పాయసాన్న నైవేద్యం సమర్పించారు. నీరాజనం, మంత్రపుష్పం అనంతరం భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు.

**వైభవంగా మహా పూర్ణాహుతి**

యాగశాలలో గణపతి, నవగ్రహ, రుద్ర సహిత చండీ హవనాలతో పాటు మహా సుదర్శన హోమం, వృద్ధి హోమం, పరివార దేవతా ప్రధానాలు నిర్వహించారు.భక్తులకు మానసిక శత్రువుల బాధలు తొలగాలని, ఆరోగ్యం, సుఖశాంతులు కలగాలని ఆకాంక్షిస్తూ తెల్ల నువ్వులు, చక్కెర, అటుకులు, బెల్లం, రవ్వ, సుగంధ ద్రవ్యాలతో హోమాలు నిర్వహించారు.కూష్మాండ బలి సమర్పణ అనంతరం నవరాత్రి యాగ మహా పూర్ణాహుతిని మంగళవాయిద్యాల నడుమ వైభవంగా నిర్వహించారు. అనంతరం రుద్రేశ్వరి దేవికి శుంభహ దుర్గార్చన, సర్వభూపాల వాహన సేవ నిర్వహించారు.దుష్టశక్తులపై విజయానికి ప్రతీక




మహిషాసురమర్దిని

పురాణాల ప్రకారం మహిషాసురుడు సహా దుష్ట రాక్షసుల ఆగడాలను తట్టుకోలేక దేవతలు జగన్మాతను ప్రార్థించగా, వారి భక్తికి మెచ్చిన అమ్మవారు మహిషాసురమర్దినిగా అవతరించి రాక్షస సంహారం చేసి దేవతలకు సుఖశాంతులను ప్రసాదించారు. మహర్నవమి సందర్భంగా నిర్వహించే పూజలు చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తాయని అర్చకులు వివరించారు.మనిషిలోని కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలు వంటి అంతర్గత శత్రువులను జయించి, సద్గుణాలను అలవరచుకోవడంలో అమ్మవారి ఆరాధన ప్రాధాన్యతను తెలియజేస్తుందని పేర్కొన్నారు. విద్య, విజ్ఞానం, వివేకం ద్వారా ధర్మబద్ధంగా జీవించాలని, మనకు లభించిన శక్తి, నైపుణ్యాలను సమాజ శ్రేయస్సు, లోకకల్యాణం కోసం వినియోగించాలనే సందేశాన్ని ఈ ఆచారాలు అందిస్తాయని వివరించారు.పూర్ణాహుతిలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని దంపతులు

ఈ మహా పూర్ణాహుతి కార్యక్రమంలో ఉత్సవ కర్త, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నీలిమ దంపతులు పాల్గొన్నారు. వివిధ రకాల హోమద్రవ్యాలను



అగ్నిహోత్రునికి సమర్పించి, అమ్మవారు భక్తులను క్షేమంగా కాపాడాలని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య దేవాలయాన్ని సందర్శించి శ్రీ రుద్రేశ్వర స్వామి, శ్రీ రుద్రేశ్వరి దేవిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్ దంపతులు, సీనియర్ జర్నలిస్టులు, కటిక సంఘం రాష్ట్ర నాయకులు కిషన్ లాల్ దంపతులు, బక్కి సతీష్--దివ్య దంపతులు, తౌటి రెడ్డి రవీందర్ రెడ్డి దంపతులు ఉభయదాతలుగా వ్యవహరించారు. ఆలయ ప్రాంగణంలో వేలాది మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.వైదిక కార్యక్రమాలను కృష్ణ యజుర్వేద పండితులు గుదిమల్ల విజయకుమారాచార్యులు, అథర్వణ వేద పండితులు భరత్ కుమార్ శర్మ, గంగు మణికంఠ శర్మ అవధాని, ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ, ప్రణవ్ కాశి విశ్వనాథ లింగాచారి, శ్రవణ్ కుమార్ తదితరులు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి డి. అనిల్ కుమార్ కార్యక్రమాలను పర్యవేక్షించారు. పల్లం రమేష్, పులి రజినీకాంత్, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డు ఎత్తివేత ఉద్యమానికి గొంతుకగా నిలవండి

**•ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి జేఏసీ వినతి**

**•డంపింగ్ యార్డు సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే**

జవహర్‌నగర్‌లోని రాంకీ డంపింగ్ యార్డును శాశ్వతంగా ఎత్తివేసి, పరిసర ప్రాంతాల ప్రజలకు ఉపశమనం కల్పించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని జవహర్‌నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ (జేఏసీ) నాయకులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కోరారు. ఈ మేరకు సోమవారం సైనిక్‌పురిలోని ఈసీఐఎల్ ప్రాంతంలో ఉన్న పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. డంపింగ్ యార్డు సమస్యపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు జేఏసీ నాయకులు తెలిపారు.

ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, గత రెండు దశాబ్దాలుగా జవహర్‌నగర్ రాంకీ డంపింగ్ యార్డు కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కాప్రా, యాప్రాల్, దమ్మాయిగూడ, చెర్లపల్లి, నాగారం, ఘట్‌కేసర్, కీసర తదితర ప్రాంతాల్లోని ప్రజలు దుర్గంధం, పొగ, భూగర్భ జలాల కాలుష్యంతో సతమతమవుతున్నారని తెలిపారు. ప్రత్యక్షంగా సుమారు 10 లక్షల మంది, పరోక్షంగా మరో 30 లక్షల మంది ఈ సమస్య ప్రభావాన్ని ఎదుర్కొంటున్నారని వివరించారు.



డంపింగ్ యార్డు నుంచి వెలువడుతున్న దుర్వాసన, పొగతో పాటు కలుషిత నీటి కారణంగా ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని జేఏసీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. శ్వాసకోశ, చర్మ సంబంధిత వ్యాధులతో పాటు ఇతర అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొంటూ, ప్రజల జీవించే హక్కును కాపాడేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

జవహర్‌నగర్ జీహెచ్ఎంసీ పరిధిలోని కార్మికనగర్, అహ్మద్‌గూడ, శాంతినగర్, గబ్బిలాలపేట, ఈస్ట్ నందమూరి నగర్, అంబేద్కర్ నగర్ తదితర ప్రాంతాల్లోని సుమారు 100 కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు దుర్వాసన, కాలుష్యం కారణంగా ఇళ్లలో ఉండలేని పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

డంపింగ్ యార్డును శాస్త్రీయ పద్ధతుల్లో శాశ్వతంగా మూసివేసి, అక్కడ పేరుకుపోయిన వ్యర్థాలను బయోమైనింగ్ విధానంలో తొలగించాలని జేఏసీ నాయకులు కోరారు. డంపింగ్ యార్డు ప్రభావిత ప్రాంతాల ప్రజలకు యుద్ధప్రాతిపదికన స్వచ్ఛమైన తాగునీరు, మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, డంపింగ్ యార్డు ఎత్తివేత ఉద్యమానికి అండగా నిలవాలని ఎమ్మెల్యేను కోరారు.

జేఏసీ విజ్ఞప్తిపై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు సైతం డంపింగ్ యార్డు ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ షేక్ షావలి, కన్వీనర్ ఉమామహేష్, కోశాధికారి పి. శివబాబు, సీపీఐ రాష్ట్ర నాయకులు వి.ఎస్. బోసు, మేడ్చల్ ఇన్‌చార్జి దామోదర్ రెడ్డి, కె. ధర్మేంద్ర, కో-కన్వీనర్లు సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్‌కు చెందిన గడ్డం సదానందం, టీజేఎస్‌కు చెందిన బద్రగామి ఆంజనేయులు, బీఎస్పీకి చెందిన బిర్రు యాకస్వామి, జవహర్‌నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్‌కు చెందిన మహ్మద్ పాషామియా, టి. కాలేషా, పీఓడబ్ల్యూ (విముక్తి)కు చెందిన గడిపే సునీత, టీఆర్‌వీఎస్‌కు చెందిన మోనార్ దుర్గాప్రసాద్, ఆర్టిఫిషియల్ ఇంగ్లీష్ బోధకులు శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి దీక్ష.. మహిళలకు రక్ష

**పట్టణంలో వైభవంగా కొనసాగుతున్న అమ్మవారి ఉత్సవాలు**





పట్టణంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గతంలో ఎన్నడూ లేనంతగా అనేక కూడళ్లు, కాలనీల్లో ప్రత్యేకంగా మండపాలు ఏర్పాటు చేసి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా సంబరాలను నిర్వహిస్తున్నారు. దీనికి తోడు చిన్నారుల నుంచి మహిళలు, యువత వరకు అనేక మంది అమ్మ వారి దీక్షలు తీసుకొని జగన్మాత సేవలో తరిస్తున్నారు. ఆమనగల్లు పట్టణప్రాంతంలో అమ్మ వారి దీక్షలు స్వీకరించిన పలువురు మహిళలు 'నేటి దర్శిని 'తో తమ అనుభవాలు పంచుకున్నారు.

**మనసు ప్రశాంతంగా ఉంటుంది**

**చెర్కు భారతమ్మ**

నేను గత కొన్ని సంవత్సరాలుగా దీక్షాధారణ స్వీకరిస్తున్నాను. నేను స్వీకరించడం చూసిమా బంధువులు తొలిసారి అమ్మవారి దీక్ష స్వీకరించారు. మాల ధరిం చకపోయినప్పటికీ కండువా ధరించి దీక్షలో ఉన్నాను. అమ్మవారి మాలధారణ దీక్షలు పాటిస్తూ పూజల్లో నిత్యం భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉంటుంది. ఇతర వ్యాపకాల జోలికి పోకుండా చెప్పులు లేకుండా సాత్వికాహారం స్వీకరిస్తూ అనుక్షణం అమ్మవారి నామస్మరణతో ఉండడం వల్ల ఎంతో ప్రశాంతంగా అనిపిస్తుంది. నా కుమార్తెలు, కోడళ్ళు సైతం భవానీ మాల ధరించనప్పటికీ పూజల్లో పాల్గొనడం వల్ల వారిలో ఆధ్యాత్మిక భావన ప్రశాంతత పెరిగింది

**గత కొన్ని సంవత్సరాల నుండి**

నిత్యం వివిధ రకాల పనులు, ఇంటి పనులు చక్కబెట్టడం, కుటుంబ వ్యవహారాలు చూసుకోవడం వంటి వాటితో క్షణం తీరిక లేకుండా గడిపే మహిళలు ఏటా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భవానీ దీక్ష స్వీకరించి అమ్మవారి సేవలో తరించడం వల్ల మనసు ఎంతో ప్రశాంతంగా ఉంటుంది. ప్రతిరోజు ఉదయాన్నే నిద్ర లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వారకు పదకొండు రోజుల పాటు అమ్మవారి జపం చేస్తూ, నామాలను ఉచ్చరిస్తూ ఉత్స వాల మండపాలు, ఆలయాల్లో ప్రతిరోజు పూజల్లో పాల్గొంటున్నాను. రాజరాజేశ్వరి మాతాకు ప్రతిరోజు నిత్యం వివిధ రకాల నైవేద్యాలను సిద్ధం చేసుకుని అమ్మవారికి సమర్పిస్తుంటాను. ఈ విధంగా చేయడం వలన మనసుకు ప్రశాంతత లభిస్తుంది.

# దేవత్‌పల్లి గ్రామ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ ముదిగొండ ఏసు

నాంపల్లి మండలం దేవత్‌పల్లి గ్రామ ప్రజలందరికీ గ్రామ సర్పంచ్ ముదిగొండ ఏసు విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు శాంతి సౌభాగ్యం ఐశ్వర్యం నింపాలని ఆయన ఆకాంక్షించారు.



ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని దేవత్‌పల్లి గ్రామంలోని ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో సిరిసంపదలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నారు. పండుగ సందర్భంగా గ్రామ ప్రజల మధ్య ఐకమత్యం సోదరభావం మరింత బలపడాలని ప్రతి ఒక్కరూ పరస్పర సహకారంతో గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

విజయదశమి పండుగ ప్రతి ఒక్కరిలో కొత్త ఆశలు ఆత్మవిశ్వాసం విజయస్ఫూర్తిని నింపాలని ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని సర్పంచ్ ముదిగొండ ఏసు ఆకాంక్షించారు.దేవత్‌పల్లి గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ఆదర్శ గ్రామంగా ఎదగాలని గ్రామ ప్రజలందరికీ మంచి జరగాలని ఆయన మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



తెలంగాణ మహిళల అత్యంత ముఖ్యమైన పండుగ బతుకమ్మ పండుగ వేడుకలు ఆదివారం ఘనంగా ముగిసాయి. సద్దుల బతుకమ్మ వేడుకలు ఆదివారం పలుచోట్ల ఘనంగాను వైభవంగాను జరిగాయి. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కోహెడ తదితర మండలాల్లో మహిళలు ఉదయం నుండే రకరకాల పూలను సేకరించి తమ బతకమ్మలను అందంగా తీర్చిదిద్దారు. సాయంకాలం వేళలలో దేవాలయం ప్రాంగణంలోనూ ముఖ్య కూడళ్ల వద్ద బతకమ్మలను ఉంచి బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతకమ్మ ఉయ్యాలో అంటూ లయబద్ధంగా పాటలు పాడుతూ వలయాకారముగా చప్పట్లు చరుస్తూ ఆటపాటలతో ఆనందోత్సవాల మధ్య గడిపారు. అనంతరం చెరువు ల్లో బతకమ్మను నిమజ్జనం చేసి గౌరమ్మను ముత్తయిదువలు ధరించారు. అలాగే తమ వెంట తెచ్చుకున్న ప్రసాదాలను ఇచ్చిపుచ్చుకున్నారు. హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు వద్ద జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు.. పలుచోట్ల సర్పంచులు ప్రజా ప్రతినిధులు అధికారులు హాజరై ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# జయహో రామానుజ' చిత్రం దసరా స్పెషల్ ఇంటర్వ్యూ







అక్టోబర్ 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్న 'జయహో రామానుజ' దసరా పండుగ ప్రత్యేక సందర్భంగా 'జయహో రామానుజ' చిత్రానికి సంబంధించిన ప్రత్యేక కామన్ ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలో సినిమా విశేషాలు, చిత్ర కథాంశం, నటీనటుల అనుభవాలు, చిత్ర నిర్మాణానికి సంబంధించిన ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. దసరా స్పెషల్‌గా రూపొందించిన ఈ ఇంటర్వ్యూ ద్వారా ప్రేక్షకులకు సినిమా గురించి మరిన్ని ఆసక్తికర విషయాలు తెలియనున్నాయి. 'జయహో రామానుజ' చిత్రం అక్టోబర్ 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# 'ధర్మన్'లో నయన్

'చంద్రముఖి', 'దర్బార్' లాంటి చిత్రాల్లో కలిసి నటించి హిట్ జోడీ అనిపించుకున్నారు అగ్రహీరో రజనీకాంత్, కథానాయిక నయనతార. ఇప్పుడు వీరిద్దరూ మరోసారి తెరపై సందడి చేయడానికి సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. రజనీకాంత్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'ధర్మన్'. అశ్వత్ మారిముత్తు దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ చిత్రంలో ఓ కీలక పాత్రలో కనువిందు చేయనున్నారట నయన్. ఆమె పాత్ర సినిమాకి ప్రధాన ఆకర్షణగా నిలవనుందని, త్వరలో దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలున్నాయని సమాచారం. కమల్ హాసన్ తన రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ సంస్థపై ఆర్.మహేంద్రన్‌తో కలిసి దీన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోన్న ఈ చిత్రంలో స్టైలిష్ డాక్టర్‌గా కనిపించనున్నారు రజనీ. ఇందులో సిమ్రాన్, రాశీఖన్నా తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# ఇమ్రాన్ ఖాన్‌కు మరో షాక్.. : ఓసీఐ కార్డు రద్దుకు సన్నాహాలు



బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ ఖాన్‌కు ఫారినర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ (FRRO) మరో నోటీసు జారీ చేసింది. ఆయన ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా కార్డును ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలని కోరింది. ఈ మేరకు 15 రోజుల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశించినట్లు సమాచారం. భారత్‌ను విడిచి వెళ్లాలంటూ గతంలో జారీ చేసిన నోటీసును బాంబే హైకోర్టులో ఇమ్రాన్ ఖాన్ సవాలు చేసిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది.భారత్‌ను విడిచి వెళ్లాలంటూ ఇచ్చిన నోటీసును సవాలు చేస్తూ ఇమ్రాన్ ఖాన్ అక్టోబర్ 17న బాంబే హైకోర్టును ఆశ్రయించారు. భారత్‌ను విడిచి వెళ్లాలన్న ఆదేశాన్ని రద్దు చేయాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 10న ముంబయిలో జరిగిన కాక్రోచ్ పార్టీ నిరసనలో ఇమ్రాన్‌ఖాన్ పాల్గొన్నారు. ఈ నిరసనలో పాల్గొన్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని, ఆ తర్వాత విడుదల చేశారు. ఈ పరిణామాల అనంతరం అక్టోబర్ 14న ఇమ్రాన్ ఖాన్‌కు భారత్‌ను విడిచి వెళ్లాలని నోటీసులు జారీ చేసింది. అక్టోబర్ 28లోగా దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది. ఇమ్రాన్ అమెరికా పౌరుడని, ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ యాక్ట్, 2025 నిబంధనలను ఉల్లంఘించినట్లు ఆరోపిస్తూ ఈ నోటీసులు ఇచ్చింది.

# 'రామాయణ' అరుదైన ఘనత.. అకాడమీ మ్యూజియంలో ప్రత్యేక ప్రదర్శన



సినీప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న 'రామాయణ: పార్ట్ 1' విడుదలకు ముందే అరుదైన ఘనత అందుకుంది. దీపావళి సందర్భంగా నవంబరు 5న ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ సినిమాని.. ఈ నెల 27న లాస్ ఏంజెలెస్‌లో ప్రసిద్ధ అకాడమీ మ్యూజియం ఆఫ్ మోషన్ పిక్చర్స్‌లోని డేవిడ్ గెఫెన్ థియేటర్లో ప్రత్యేకంగా ప్రదర్శించనున్నారు. ఈ వరల్డ్ ప్రీమియర్‌కి ప్రత్యేక ఆహ్వానితులకు మాత్రమే ప్రవేశముంది. హాలీవుడ్ ప్రముఖులు, దర్శకులు, విదేశీ మీడియా ప్రతినిధులు, భారతీయ చిత్రసీమకి చెందిన పలువురు తారలు దీనికి హాజరు కానున్నారు. ఎంతో ప్రతిష్ఠాత్మకమైన అకాడమీ మ్యూజియంలో.. ఆస్కార్ స్థాయి వేడుకల సరసన మన 'రామాయణ' ప్రీమియర్ జరగడం భారతీయ సినిమా చరిత్రలోనే ఓ మైలురాయిగా నిలవనుంది.భారతీయ పురాణ ఇతిహాసాన్ని ప్రపంచ వేదికపై తీసుకెళ్లేందుకు ఇది దోహదపడనుందని చిత్ర బృందం పేర్కొంది. 945మంది సీటింగ్ సామర్థ్యమున్న ఈ డేవిడ్ గెఫెన్ థియేటర్లో పూర్తి స్థాయి ప్రేక్షకుల సమక్షంలో 3డీలో సినిమాని ప్రదర్శించనున్నారు. దీపావళి సందర్భంగా ఈ ప్రదర్శన జరుగుతుండటంతో భారతీయ సంస్కృతి, పండగ వాతావరణాన్ని ప్రతిబింబించేలా వేడుకని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిలో భాగంగానే రెడ్ కార్పెట్ వేడుకకి వచ్చే అతిథులంతా సంప్రదాయ భారతీయ దుస్తుల్లోనే హాజరు కావాలని కోరారు. నితేశ్ తివారీ దర్శకత్వంలో ముస్తాబైన ఈ 'రామాయణ'లో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి, రావణుడిగా యశ్ ప్రధాన పాత్రలు పోషించారు. దీన్ని ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్, డీఎన్‌ఈజీ, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. ఇక ఈ చిత్ర రెండో భాగం 'రామాయణ: పార్ట్ 2' వచ్చే ఏడాది దీపావళికి థియేటర్లలోకి రానుంది.

# టైగర్ ష్రాఫ్‌పై కాల్పులు.. ముగ్గురు షూటర్ల అరెస్ట్..!



బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్‌పై కాల్పులు జరిపిన నిందితులను రాజస్థాన్ కోటాలో పోలీసులు అరెస్ట్ చేశారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ముగ్గురు షూటర్లు రైలులో ప్రయాణిస్తుండగా కోటా రైల్వే స్టేషన్‌లో వీరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులలో ఇద్దరు హరియాణాకు చెందినవారు కాగా, ఒకరు బిహార్‌కు చెందిన యువకుడిగా పోలీసులు గుర్తించారు. ఈ ముగ్గురూ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో సంబంధం కలిగి ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ప్రొఫెషనల్ షూటర్లే కాల్పులు జరిపినట్లు జాతీయ మీడియాకు పోలీసులు తెలిపినట్లు సమాచారం. కాల్పులకు ముందు నటుడి కదలికలను రెక్కీ చేసి దాడి చేసినట్లు తెలుస్తోంది. టైగర్ ష్రాఫ్ ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా జుహు ఫుట్‌బాల్ మైదానానికి వెళ్తాడని తెలుసుకొని దుండగులు ఈ దాడికి ప్రణాళిక రచించారని దర్యాప్తు వర్గాలు తెలిపాయి. కారులో అక్కడి నుంచి ఆయన వెళ్లిపోయే సమయానికి దాడి చేసేందుకు వీలుగా వాళ్లు ప్రణాళికలు వేసుకొన్నారు. కాల్పుల అనంతరం నిందితులు అంధేరి వెస్ట్ రైల్వే స్టేషన్ దగ్గర తమ మోటార్ సైకిల్‌ను వదిలేసి, బోరివాలి వైపు వెళ్లే ట్రైన్ ఎక్కారు. ఆ తర్వాత మహారాష్ట్ర సరిహద్దు దాటి పొరుగున ఉన్న గుజరాత్‌లోకి ప్రవేశించినట్లు పోలీసులు వెల్లడించారు. వాస్తవానికి కాల్పులకు గంట ముందు కూడా టైగర్ ఫుట్‌బాల్ మైదానం వద్దకు తన కోసం వచ్చిన ఫ్యాన్స్‌తో ముచ్చటించారు. ఆ వీడియో కూడా ప్రస్తుతం వైరల్‌గా మారింది. మరోవైపు ఇలాంటి కాల్పులను ఉపేక్షించేది లేదని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడణవీస్, ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే ప్రకటించారు. ఆదివారం రాత్రి ష్రాఫ్‌ను పరామర్శించిన ఏక్‌నాథ్ శిందే.. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ముంబయిలో ఇలాంటి ఘటనలను జరగనీయబోమని ఆయన స్పష్టం చేశారు. ఇక ఈ కాల్పులను ఆల్ ఇండియన్ సినీ వర్కర్స్ అసోసియేషన్ ఖండించింది.

# రివార్డులతో పాటు అవార్డుల్నీ సాధించే సినిమా ఇది


గోరేటి వెంకన్న, జగన్, అనుపమ, నరేశ్, భద్రప్ప

"భావోద్వేగాలతో ప్రతి తెలుగు వాడినీ కలిపే సినిమా 'క్రేజీ కళ్యాణం" అన్నారు నటుడు నరేశ్ వీకే. ఈ చిత్రం రివార్డులతో పాటు అవార్డుల్నీ సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఆయన.. అనుపమ పరమేశ్వరన్, అఖిల్ రాజ్, తరుణ్ భాస్కర్ ప్రధాన పాత్రధారులుగా నటించిన ఈ చిత్రాన్ని భద్రప్ప గాజుల తెరకెక్కించారు. బూసం జగన్ మోహన్ రెడ్డి నిర్మించారు. ఈ సినిమా ఇటీవల విడుదలైన నేపథ్యంలో ఆదివారం హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నటి అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ.. "థియేటర్లలో ప్రేక్షకుల స్పందన చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. ఇలాంటి సబ్జెక్ట్‌ని నమ్మి సినిమా చేయాలంటే ధైర్యంతో పాటు మంచి అభిరుచి ఉన్న ఇలాంటి టీమ్ కావాలి. నేను నా కెరీర్‌లో కథా బలమున్న చిత్రాలతో పాటు కమర్షియల్ హంగులున్న సినిమాలూ ప్రయత్నిస్తున్నా. దానివల్ల ప్రేక్షకులకి వినోదంతో పాటు ఓ చిన్న సందేశం కూడా ఇవ్వగలుగుతున్నా. కుటుంబ ప్రేక్షకులు మా చిత్రాన్ని ఆదరిస్తున్నారు. అందుకే షోలు పెరుగుతున్నాయి.. హౌస్‌ఫుల్స్ అవుతున్నాయి" అన్నారు.

# అందుకే నాయికా ప్రాధాన్య కథలో!

"'సైయారా' తర్వాత రొమాంటిక్ చిత్రాలకు దూరంగా ఉండి.. సోలో సినిమా చేయాలనుకున్నాన"ని అంటున్నారు బాలీవుడ్ యువ కథానాయిక అనీత్ పడ్డా. చిత్రపరిశ్రమలోకి వచ్చిన తొలి అడుగులోనే మంచి క్రేజ్ సంపాదించుకున్న ఈ తార.. త్వరలో 'శక్తి శాలిని' అనే మహిళా ప్రాధాన్య చిత్రంతో అలరించడానికి సన్నద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అనీత్ మాట్లాడుతూ.. "హారర్ నేపథ్యంలో రూపొందుతున్న 'శక్తి శాలిని'లో నటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా. 'సైయారా' తర్వాత నేను ఇలాంటి చిత్రంలోనే నటించాలని ఆశపడ్డా. అతీంద్రియ శక్తులతో రూపొందుతున్న ఈ చిత్రం నాలోని కొత్త కోణాన్ని తెరపై ఆవిష్కరించనుంది. నిజం చెప్పాలంటే నేను ఒక నాయికా ప్రాధాన్య కథలో నటించాలనుకున్నా. ఎందుకంటే ఇది నా సినిమా అని గర్వంగా చెప్పుకోగలిగే అవకాశం నాకు రావాలని కోరుకున్నా. కానీ రెండో సినిమాతోనే ఇలాంటి ఆఫర్ లభించడం ఆనందంగా ఉంది. ఈ సినిమా మొత్తం బాధ్యత నాపైనే ఉండటం కొంచెం భయంగా అనిపించినప్పటికీ.. చిత్ర ఫలితం ఏదైనా సరే... దానికి నేను బాధ్యత వహిస్తా" అని చెప్పుకొచ్చారు.



# డంపింగ్ యార్డు ఎత్తివేత ఉద్యమానికి గొంతుకగా నిలవండి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి జేఏసీ వినతి
- డంపింగ్ యార్డు సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే



జవహర్‌నగర్‌లోని రాంకీ డంపింగ్ యార్డును శాశ్వతంగా ఎత్తివేసి, పరిసర ప్రాంతాల ప్రజలకు ఉపశమనం కల్పించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని జవహర్‌నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ (జేఏసీ) నాయకులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కోరారు. ఈ మేరకు సోమవారం సైనిక్‌పురిలోని ఈసీఐఎల్ ప్రాంతంలో ఉన్న పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. డంపింగ్ యార్డు సమస్యపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు జేఏసీ నాయకులు తెలిపారు.

ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, గత రెండు దశాబ్దాలుగా జవహర్‌నగర్ రాంకీ డంపింగ్ యార్డు కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కాప్రా, యాప్రాల్, దమ్మాయిగూడ, చెర్లపల్లి, నాగారం, ఘట్‌కేసర్, కీసర తదితర ప్రాంతాల్లోని ప్రజలు దుర్గంధం, పొగ, భూగర్భ జలాల కాలుష్యంతో సతమతమవుతున్నారని తెలిపారు. ప్రత్యక్షంగా సుమారు 10 లక్షల మంది, పరోక్షంగా మరో 30 లక్షల మంది ఈ సమస్య ప్రభావాన్ని ఎదుర్కొంటున్నారని వివరించారు.

డంపింగ్ యార్డు నుంచి వెలువడుతున్న దుర్వాసన, పొగతో పాటు కలుషిత నీటి కారణంగా ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని జేఏసీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. శ్వాసకోశ, చర్మ సంబంధిత వ్యాధులతో పాటు ఇతర అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొంటూ, ప్రజల జీవించే హక్కును కాపాడేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

జవహర్‌నగర్ జీహెచ్‌ఎంసీ పరిధిలోని కార్మికనగర్, అహ్మద్‌గూడ, శాంతినగర్, గబ్బిలాలపేట, ఈస్ట్ నందమూరి నగర్, అంబేద్కర్ నగర్ తదితర ప్రాంతాల్లోని సుమారు 100 కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు దుర్వాసన, కాలుష్యం కారణంగా ఇళ్లలో ఉండలేని పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

డంపింగ్ యార్డును శాస్త్రీయ పద్ధతుల్లో శాశ్వతంగా మూసివేసి, అక్కడ పేరుకుపోయిన వ్యర్థాలను బయోమైనింగ్ విధానంలో తొలగించాలని జేఏసీ నాయకులు కోరారు. డంపింగ్ యార్డు ప్రభావిత ప్రాంతాల ప్రజలకు యుద్ధప్రాతిపదికన స్వచ్ఛమైన తాగునీరు, మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, డంపింగ్ యార్డు ఎత్తివేత ఉద్యమానికి అండగా నిలవాలని ఎమ్మెల్యేను కోరారు.

జేఏసీ విజ్ఞప్తిపై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు సైతం డంపింగ్ యార్డు ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ షేక్ షావలి, కన్వీనర్ ఉమామహేష్, కోశాధికారి పి. శివబాబు, సీపీఐ రాష్ట్ర నాయకులు వి.ఎస్. బోసు, మేడ్చల్ ఇన్‌చార్జి దామోదర్ రెడ్డి, కె. ధర్మేంద్ర, కో–కన్వీనర్లు సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్‌కు చెందిన గడ్డం సదానందం, టీజేఎస్‌కు చెందిన బద్రగామి ఆంజనేయులు, బీఎస్పీకి చెందిన బిర్రు యాకస్వామి, జవహర్‌నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్‌కు చెందిన మహ్మద్ పాషామియా, టి. కాలేషా, పీఓడబ్ల్యూ (విముక్తి)కు చెందిన గడిపె సునీత, టీఆర్‌వీఎస్‌కు చెందిన మోనార్ దుర్గాప్రసాద్, ఆర్టిఫిషియల్ ఇంగ్లీష్ బోధకులు శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లు కూలీల వేతనాలు అల్వేన్సులు పెంచాలని

## ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు బెల్లంకొండ గురువేగౌడ్

- రైస్ మిల్లు డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు చలి కంటి జానయ్య ఆధ్వర్యంలో రైస్ మిల్లు కార్మికుల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు






బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్ల వేతనాల పెంచుట కోరకు నూతన అగ్రిమెంట్ కు యాజమాన్యం సహకరించాలి...

హుజూర్ నగర్ టౌన్ :

అడ్డగోలుగా పెరిగిన నిత్యవసరాల వస్తువుల ధరలను దృష్టిలో ఉంచుకొని పార్ బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్లకు పార్ బాయిల్డ్ రైస్ మిల్ యాజమాన్యం వేతనాలు పెంచాలని ఐఎన్టీయూసీ హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురువయ్య గౌడ్ అన్నారు. సోమవారం హుజూర్ నగర్ పట్టణం లోని మిర్యాలగూడ రోడ్ లో పార్ బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు చలికంటి జానయ్య ఆధ్వర్యంలో ×చీఖజ అనుబంధ పార్ బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బెల్లకొండ గురవయ్య హాజరై డ్రైవర్స్ ఎదుర్కొంటున్న సమస్యల గురించి మాట్లాడారు. ప్రస్తుతం యాజమాన్యాలు కాలం కాలేదు పంటలు పండలేదు ప్రాజెక్టుల్లో నీరులేదు అనే సాకులు చూపవద్దు డ్రైవర్స్ కు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి రెగ్యులర్గా పెంచాల్సిన వేతనాల విషయంలో రైస్ మిల్ యాజమాన్యాలు జాప్యం చేయడం సరైన పద్ధతి కాదని హితవు పలి కారు. రైస్ మిల్ డ్రైవర్స్ కు వేతనాలు పెంచి వారికి భరోసాగా నిలవాలని కోరారు......................................... ఈ కార్యక్రమం లో×చీఖజ పట్టణ అధ్యక్షులు మద్దం నాగేందర్.. జీల్ల నాయకులు చింతకాయల రాము యూనియన్ జనరల్ సెక్రటరీ మేకపోతుల వీరబాబు.. గడ్డం నాగరాజు.ముత్యల విరయ్య. శీలం శీను. పగిడి వేంకన్న..మోదల సీతారాములు. కారింగుల అంజి. గుంజ లక్ష్మి నారాయణ.. నాని. శాసనాల శ్రీను.. నాగరాజు..కంకణల రామయ్య. యల్లయ్య కనకయ్య తదితరులు పాల్గొన్నారు

# చెన్నూర్ పట్టణాన్ని ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తాం,

- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,





చెన్నూర్ పట్టణాన్ని ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, అన్నారు. సోమవారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో 15వ వార్డులో అభివృద్ధి పనులకు అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మాట్లాడుతూ చెన్నూర్ పట్టణంలో రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు సహకరించడం అభినందనీయమని, ప్రజల సహకారంతోనే అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయగలమని తెలిపారు. డి.ఎం.ఎఫ్.టి. నిధుల ద్వారా 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, రోడ్డు విస్తరణలో భాగంగా దుకాణాలు కోల్పోయిన వ్యాపారులకు ప్రత్యామ్నాయంగా 70 షాపులను కేటాయించేందుకు చర్యలు చేపట్టాలని, స్లాట్ల వారీగా కేటాయింపు ప్రక్రియను నిర్వహించి 3, 4 నెలలలో పూర్తి చేయాలని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలను తగ్గించి, లారీల రాకపోకల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా బైపాస్ రహదారి నిర్మాణానికి 1 కోటి 60 లక్షల రూపాయలతో పనులు చేపట్టే అంశాన్ని పరిశీలించి, పట్టణాన్ని ఆధునికంగా తీర్చిదిద్దేందుకు రహదారులు, డ్రైనేజీలు, మార్కెట్లు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గోదావరి పుష్కరాల సందర్భంగా అవసరమైన ఏర్పాట్లు, అభివృద్ధి పనుల కోసం 6 కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్‌లోని శివాలయ అభివృద్ధికి 17 కోట్ల రూపాయలతో పనులు చేపట్టే అంశాన్ని పరిశీలించడం జరుగుతుందని, పుష్కరాలకు వచ్చే భక్తులకు, స్థానిక ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పట్టణంలోని అన్ని వార్డులలో సి.సి. డ్రైనేజీల నిర్మాణం చేపట్టి పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం 20 లక్షల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నాన్‌వెజ్ మార్కెట్, ప్రజా మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ముదిరాజ్, మైనారిటీ, గౌడ, పద్మశాలి, తదితర వర్గాలకు అవసరమైన కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, సోమనపల్లిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటుకు 200 కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వసతి సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 20 లక్షల మంది విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం అల్పాహారం అందించే పథకం అమలవుతుందని, విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు, చదువుపై ఏకాగ్రత పెంపొందించేందుకు ఈ పథకం దోహదపడుతుందని తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత సమయంలో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. పట్టణాన్ని ఆధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు.

పట్టణంలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి క్యాజువాలిటీ విభాగం, అత్యవసర వైద్య సేవల నిర్వహణ, రోగులకు అందిస్తున్న చికిత్స అంశాలను పరిశీలించి, సిబ్బంది హాజరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారులు, వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఆసుపత్రిలో రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సదుపాయాలు కల్పించాలని తెలిపారు. వైద్యులు సమన్వయంతో విధులు నిర్వహించాలని, ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన వైద్య పరికరాల వివరాలను తెలుసుకుని, వాటిని సమకూర్చేందుకు చర్యలు తీసుకోవాలని, అత్యవసర వైద్య సేవలకు అవసరమైన పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సకాలంలో నాణ్యమైన వైద్యం అందేలా వైద్యులు, సిబ్బంది బాధ్యతతో పని చేయాలని, రోగులకు అవసరమైన వైద్య సదుపాయాలను మెరుగుపరుస్తూ, ఆసుపత్రి అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఆసుపత్రిలోని ఆర్.ఓ. ప్లాంట్‌ను పరిశీలించి, రోగులు, వారి సహాయకులకు శుద్ధి చేసిన త్రాగునీటిని అందించాలని, ఆసుపత్రి ప్రాంగణంలో పరిశుభ్రతను పాటిస్తూ, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు సూచించారు.

పట్టణంలోని మధన పోచమ్మ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నూతన కమిటీ చైర్ పర్సన్ తనుగుల సతీష్, పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ మల్లికార్జున్, చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , చైర్‌పర్సన్ పెద్దింటి పద్మ, డి.సి.హెచ్.ఎస్. డా. కోటేశ్వర్ రావు, ఆసుపత్రి పర్యవేక్షకులు డా. సత్యనారాయణ, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 49 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి అనుమతి

## --శాతవాహన యూనివర్సిటీలో



## -- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు.

తొలి విడతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఏడు విశ్వవిద్యాలయాల్లో మొత్తం 429 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను ప్రత్యక్ష నియామకాల ద్వారా భర్తీ చేయనుండగా, శాతవాహన యూనివర్సిటీ పరిధిలో 49 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతినిచ్చిందని మంత్రి తెలిపారు. ఈ నియామకాలకు సంబంధించి రాష్ట్ర ఆర్థిక శాఖ జీవో నంబర్లు 141, 142లను విడుదల చేసిందని, కామన్ గైడ్‌లైన్స్ మరియు రోస్టర్ విధానానికి అనుగుణంగా ఈ నెలాఖరు నాటికి నోటిఫికేషన్లు వెలువడనున్నాయని పేర్కొన్నారు.

శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని వివిధ కళాశాలల్లో ఖాళీల వివరాలు ఇలా ఉన్నాయి.

యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (హుస్నాబాద్)
కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ (సిఎస్ఈ)07
సిఎస్ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్07, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఇసిఇ),07ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి)05,ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఇఇఇ)01,
మెకానికల్ ఇంజినీరింగ్02,
ఇంగ్లీష్ 01,మ్యాథమెటిక్స్02,
ఫిజిక్స్02, కెమిస్ట్రీ02,ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్01,
లైబ్రేరియన్:01,
యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ లా (యూనివర్సిటీ క్యాంపస్)
లా (న్యాయశాస్త్రం)08,
యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ (ఎల్ఎండీ క్యాంపస్)
ఫార్మసీ02,
యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ (యూనివర్సిటీ క్యాంపస్)
కామర్స్1,

ఈ పోస్టుల భర్తీ ద్వారా ఉన్నత విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు నాణ్యమైన విద్యాబోధన అందుబాటులోకి వస్తుందని మంత్రి వివరించారు. అర్హత గల నిరుద్యోగ యువత ఈ నియామక అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన

# తెలంగాణ ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు

## తెలిపిన మేకల వెంకటేష్ యాదవ్



నాంపల్లి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ విజయదశమి (దసరా) పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర జనరల్ సెక్రటరీ మేకల వెంకటేష్ యాదవ్.ఈ సందర్భంగా మేకల వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు శాంతి సౌభాగ్యాలను నింపాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఆనందంగా జీవించాలని కోరుకున్నారు.

దసరా పండుగ ప్రజల్లో ఐక్యతా భావాన్ని పెంపొందిస్తూ పరస్పర ప్రేమాభిమానాలకు ప్రతీకగా నిలవాలని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతూ తమ కుటుంబాలతో సంతోషంగా పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకుంటూ మరోసారి రాష్ట్ర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాష్ట్ర పక్షి 'పాలపిట్ట'ను కాపాడండి

## -- సిద్ధిపేట అటవీ శాఖ అధికారి పద్మజా రాణి



తెలంగాణ రాష్ట్ర పక్షి అయిన 'పాలపిట్ట' ( ఇండియన్ రోలర్ )ను కాపాడాలని సిద్దిపేట జిల్లా అటవీ శాఖ అధికారి పద్మజారాణి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ దసరా పండుగ సందర్భంగా పాలపిట్ట విశిష్టతను గుర్తించి, కాపాడాలని సిద్ధిపేటలోని తెలంగాణ అటవీ శాఖ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దసరా పండుగ సందర్భంగా అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారము చూసి నమస్కరించడం వంటివి మాత్రమే చేయాలని ఆమె పేర్కొన్నారు.వన్యప్రాణి (సంరక్షణ) చట్టం, 1972 ప్రకారం, పాలపిట్టను పట్టుకోవడం, విక్రయించడం లేదా హింసించడం నేరం. ఈ పక్షి సదరు చట్టంలోని షెడ్యూల్–×× కింద రక్షణ కలిగి ఉందని తెలిపారు. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే మూడు నెలల వరకు జైలు శిక్ష, రూ. లక్ష వరకు జరిమానా లేదా రెండు పర్యాయాల శిక్ష విధించే అవకాశం ఉందని వివరించారు.

పాలపిట్టలను కాపాడటం ద్వారా, జంతు హింస లేని దసరా పండుగను జరుపుకోవాలని ప్రజలను కోరుతున్నామని వివరించారు. ఎవరైనా పాలపిట్టలను పట్టుకున్నా, విక్రయించినా లేదా ప్రదర్శించినా, వెంటనే టోల్–ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్లు 18004255364 లేదా 9803338666కు సమాచారం అందించాలని సిద్దిపేట జిల్లా అటవీ శాఖ అధికారి.ఎ పద్మజారాణి(ఐఎఫ్ఎస్) వెల్లడించారు.

# అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం

**చివరి లబ్ధిదారుడి వరకు ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ..**
**ఇదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం**
**ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా సంక్షేమ పథకాల అమలు ఆగదు**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిరంతరాయంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం**
**పాలేరు నియోజకవర్గం కూసుమంచిలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీకి శ్రీకారం చుట్టిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**





**ఖమ్మం, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:**
తెలంగాణలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతరాయంగా కొనసాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. కులం, మతం, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు అందించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుందని, చివరి అర్హుడైన లబ్ధిదారుడికి కూడా న్యాయం జరిగే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.
దసరా పండుగను పురస్కరించుకొని తన సొంత నియోజకవర్గమైన పాలేరులోని కూసుమంచి క్యాంపు కార్యాలయంలో సోమవారం కూసుమంచి మండలానికి చెందిన రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంత్రి మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నిజం చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ఆకర్షణీయమైన ప్రకటనలు, ఆచరణ సాధ్యం కాని హామీలతో ప్రజలను మభ్యపెట్టిన గత ప్రభుత్వాల తరహాలో కాకుండా, ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రజా ప్రభుత్వ విధానమని తెలిపారు.
రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం
రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 4.50 లక్షల ఇళ్లు, రెండో విడతలో 2.50 లక్షల ఇళ్లు మంజూరు చేయడంతో పాటు, హైదరాబాద్‌లో లక్ష ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి తెలిపారు. నగరంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పనులు సైతం ప్రారంభించామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు తండాల్లో నివసించే అర్హులైన పేద కుటుంబాలకు కూడా విడతలవారీగా ఇళ్లు మంజూరు చేస్తున్నామని వివరించారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2.30 లక్షల నుంచి 2.40 లక్షల వరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. ఆర్థికపరమైన సవాళ్లు ఉన్నప్పటికీ పేదల సంక్షేమం విషయంలో ప్రభుత్వం వెనుకడుగు వేయబోదని మంత్రి స్పష్టం చేశారు. మూడో, నాలుగో విడతల్లోనూ అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, ఎన్ని విడతలు అవసరమైనా పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక, మంజూరులో ఎలాంటి పక్షపాతానికి తావులేకుండా పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లోనూ అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేస్తున్నామని చెప్పారు. పేదరికమే ప్రామాణికంగా అర్హులను గుర్తించి, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చివరి వ్యక్తి వరకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం**
ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి వివరించారు. సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతు బీమా వంటి పథకాల ద్వారా పేదలు, రైతులకు అండగా నిలుస్తున్నామని తెలిపారు.
ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, కూసుమంచి మండల ఎంపీడీవో జశ్వంత్ కుమార్, తహసీల్దార్ సైదులు, హౌసింగ్ డీఈ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కూటమిని గెలిపించండి: సీఎం చంద్రబాబు




**అమరావతి, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19 :**
స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్రం, రాష్ట్రం, స్థానిక సంస్థల్లో ఒకే ప్రభుత్వం ఉంటే అభివృద్ధి వేగవంతమవుతుందని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.
2029 నాటికి 36 సాగునీటి ప్రాజెక్టుల పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, పోలవరం, అమరావతి నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నామని చెప్పారు. విశాఖ, తిరుపతి, అమరావతిని ఆర్థిక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తున్నామని, నియోజకవర్గానికో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షల కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు.
గత ప్రభుత్వ పాలనలో పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు రెండున్నరేళ్లు పట్టిందని విమర్శించారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామాలు, పట్టణాల్లో పరిశుభ్రమైన వాతావరణం కల్పిస్తున్నామని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో బీసీలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, యువత, మహిళలకు ప్రాధాన్యమిచ్చామని, ఆయా వర్గాలకు 63.6 శాతం సీట్లు కేటాయించామని పేర్కొన్నారు. ప్రజలు మెచ్చిన అభ్యర్థులను ఎన్నుకొని అభివృద్ధికి తోడ్పడాలని సీఎం కోరారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో రైతులకు ప్రభుత్వం దసరా కానుక

**రా=ప్రా ఇందిరమ్మ వరద కాలువ ప్యాకేజీ-3 పనులకు రూ.211.172 కోట్లతో పరిపాలనా ఆమోదం**
**కాలువల పటిష్టత, సీసీ లైనింగ్ పనులకు అదనంగా రూ.40.779 కోట్లతో కొత్త టెండర్లకు అనుమతి**
**హుస్నాబాద్ నియోజకవర్గంలో 38 బ్రిడ్జిల నిర్మాణం..**
**22 గ్రామాల్లో 24,398 ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనం**
**ఏడాది లోపు పనులు పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,**
అక్టోబర్ 19: హుస్నాబాద్ నియోజకవర్గ రైతాంగానికి సాగునీటి సౌకర్యాలు మరింత మెరుగుపరిచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం దసరా కానుక అందించిందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (రా=ప్రా) పరిధిలోని ఇందిరమ్మ వరద కాలువ ప్యాకేజీ-3 పనులకు సంబంధించి ప్రభుత్వం జీవో నెం.518 (+.రా.౯.చీశ.518, తేదీ: 19.10.2026) ద్వారా కీలక పరిపాలనా అనుమతులు మంజూరు చేసిందని వెల్లడించారు.
రైతులకు సాగునీరు అందించడంతో పాటు నీటిపారుదల వ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి పేర్కొన్నారు. ఇందులో భాగంగా రూ.211.172 కోట్లతో వేరియేషన్ ఎస్టిమేట్-××కు పరిపాలనా ఆమోదం లభించగా, మరోవైపు ఎడమ, కుడి ప్రధాన కాలువల్లో సీసీ లైనింగ్, అదనపు నిర్మాణాల కోసం రూ.40.779 కోట్లతో కొత్త టెండర్లు పిలిచేందుకు ప్రత్యేకంగా అనుమతి మంజూరైందని తెలిపారు.
హుస్నాబాద్ నియోజకవర్గంలో 38 బ్రిడ్జిల నిర్మాణం
ఎంఎంఆర్ కుడి ప్రధాన కాలువ పరిధిలో హుస్నాబాద్ నియోజకవర్గంలోని చిగురుమామిడి, సైదాపూర్ మండలాల్లో మొత్తం 38 బ్రిడ్జిల నిర్మాణం చేపట్టనున్నారు. ఈ పనులతో 22 గ్రామాలకు చెందిన రైతులకు, మొత్తం 24,398 ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనం చేకూరనుంది.
చిగురుమామిడి మండలం:
మండలంలోని ఇందుర్తి, ముదిమాణిక్యం, రామంచ, సీతారాంపూర్, రేకొండ, బొమ్మనపల్లి, పీచుపల్లి, చిన్న ముల్కనూర్ గ్రామాల్లో 19 బ్రిడ్జిలు నిర్మించనున్నారు. ఈ పరిధిలో 5,620 ఎకరాల ఆయకట్టు ఉంది. సైదాపూర్ మండలం, దూదేనపల్లి, ఆకునూర్, పేర్కపల్లి, వెంకటేశ్వరపల్లి, ఘన్‌పూర్, బొమ్మకల్, అమ్మనగుర్తి, ఏక్లాస్‌పూర్, ఎలబోతారం, గొడిశాల, రాయికల్, సైదాపూర్, సోమారం, వెన్నంపల్లి గ్రామాల్లో మరో 19 బ్రిడ్జిలు నిర్మించనున్నారు. ఈ పరిధిలో 18,778 ఎకరాల ఆయకట్టు ఉంది. రెండు మండలాల్లో కలిపి 38 బ్రిడ్జిల నిర్మాణంతో 22 గ్రామాల్లోని రైతులకు సాగునీటి సౌకర్యాలు మెరుగుపడనున్నాయని మంత్రి తెలిపారు. ఎంఎంఆర్ ప్యాకేజీ కింద పెండింగ్ పనులను ఏడాదిలోపు పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.
కాలువల పటిష్టతకు రూ.40.779 కోట్లతో ప్రత్యేక పనులు
ఎడమ ప్రధాన కాలువ (ౡవీజ), కుడి ప్రధాన కాలువ (=వీజ) పరిధిలోని సున్నితమైన ప్రాంతాల్లో సీసీ లైనింగ్ పనులు, అదనపు నిర్మాణాల కోసం రూ.40.779 కోట్లతో కొత్త టెండర్లు పిలిచేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ పనుల ద్వారా కాలువల పటిష్టత పెరగడంతో పాటు నీటి సరఫరా మరింత సమర్థవంతంగా జరిగి, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు అవకాశం ఏర్పడుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.
పట్టణీకరణ విస్తరణ, గ్రానైట్ క్వారీల ఏర్పాటు వంటి క్షేత్రస్థాయి మార్పులను పరిగణనలోకి తీసుకుని ప్యాకేజీ పరిధిలోని 9,125 ఎకరాల ఆయకట్టును తొలగించడంతో పాటు, ఒప్పంద విలువను రూ.8.83 కోట్లు తగ్గించినట్లు తెలిపారు.
పనులకు సాంకేతిక మంజూరు ఇచ్చే ముందు నేల వర్గీకరణ, డిజైన్లు, డ్రాయింగ్‌ల పరిశీలనతో పాటు నిబంధనల ప్రకారం టెండర్ల ప్రక్రియ నిర్వహించే బాధ్యతలను కరీంనగర్ ఇంజనీర్-ఇన్-చీఫ్ పర్యవేక్షిస్తారని జీవోలో పేర్కొన్నట్లు మంత్రి వివరించారు. రైతాంగ సంక్షేమానికి, సాగునీటి రంగ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ఈ పనులకు పరిపాలనా అనుమతులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు.
హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధితో పాటు రైతులకు సాగునీటి సౌకర్యాలు మెరుగుపడేలా నిరంతరం కృషి చేస్తానని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ప్రాంతీయ రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎల్‌నినోపై డిప్యూటీ సీఎం భట్టి అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ



**హైదరాబాద్ , ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19 :**
రాష్ట్రంలో ఎల్‌నినో కారణంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకున్నాయి. ఈ నేపథ్యంలో ఎల్‌నినో పరిస్థితులపై అధ్యయనానికి కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కమిటీకి చైర్మన్‌గా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యవహరించనున్నారు. ఈ కమిటీలో మంత్రులు సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతోపాటు వాకిటి శ్రీహరి సభ్యులుగా వ్యవహరిస్తారు. ఈ మేరకు ప్రభుత్వం సోమవారం ఆదేశాలు జారీ చేసింది.
కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలపై ఈ కమిటీ సమీక్షించనుంది. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో తాగు నీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టనుంది. నీటి లభ్యత, తాగు నీటి సరఫరాపై నిరంతర సమీక్షలు నిర్వహించనుంది. ఇక జల సంరక్షణకు ప్రాధాన్యం.. ఇంకుడు గుంతలు, ఊట కుంటల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించనుంది.
వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాల పెంపునకు ప్రత్యేక చర్యలు చేపట్టనుంది. వేసవికి ముందే గ్రామీణ నీటి సమస్యల గుర్తింపు, పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేయనుంది. అలాగే ఎల్‌నినో ప్రభావంపై ఎప్పటికప్పుడు సమీక్షించి.. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ కమిటీ సిఫార్సులు చేయనుంది.

# ' కత్తిపోటు కన్నా కర్మ పోటు చాలా తీవ్రమైనది."






**ట్రైనెట్ న్యూస్ శశిమోహన కాంతి కిరణం...**
కత్తి ద్వారా జరిగే గాయం కంటే మన కర్మ ఫలితానికి వచ్చే శిక్ష చాలా పెద్దది. చాలా ప్రమాదకరమైనది కూడా.
మానవ జీవితంలో శారీరక గాయాలు అన్నవి చాలా సహజం. ఒక వ్యక్తిని మరొక వ్యక్తి గాయపరిస్తే అది 'కత్తిపోటు. కానీ దానికంటే మించి తీవ్రమైనది కర్మ పోటు. కర్మ పోటు అంటే మనం ఇతరులకు మంచిగాని, చెడుగాని ఏది తలపెట్టినా అది తిరిగి మనకే వస్తుంది అని అంటారు. మనం చేసే కీడు ఏదో ఒక రూపంలో మనకు రెట్టింపై తిరిగి వస్తుంది. దానినే కర్మ పోటు అంటారు. కత్తిపోటు వల్ల కలిగిన గాయం మందులతో మానిపోతుంది. కానీ కర్మతో వచ్చే గాయం చావు దెబ్బతీస్తుంది. కర్మపోటుతో మనిషికి తట్టరుకోలేని నష్టం కలుగుతుంది. ఈ కర్మ పోటుకి రాజైనా ,చక్రవర్తి అయినా, పేదవాడైనా ఎవరైనా సరే ఈ జన్మలోనైనా వచ్చే జన్మలోనైనా అది అనుభవించాల్సిందే. ఒక్కోసారి వ్యక్తి చేసిన ఘోరమైన పాపాలు అతనితోనే అంతము కావు వారి పిల్లలకు ,రాబోయే తరాలకు కూడా ఆ కర్మల ప్రభావం శాపంగా మారుతుందని పెద్దలు చెబుతారు. కత్తిపోటు కేవలం శరీరానికి పరిమితమైతే, కర్మ పోటు జీవితాన్ని సర్వనాశనం చేస్తుంది. కర్మ అనే అదృశ్య హస్తం ప్రతి ఒక్కరి పనులను గమనిస్తూనే ఉంటుంది. చాలామంది అనుకుంటారు ఆ... ఎవరు చూశారులే అని.. కానీ మానవ శక్తి మించిన మహాశక్తి ఒకటి ఉందని ,అది ఎప్పుడు గమనిస్తూనే ఉంటుందని ,దానినే మనం దైవం అంటామని గ్రహించాలి. అందుకే మహా మహా చక్రవర్తులు కూడా వారి కర్మను తప్పించుకోలేకపోయారు. మనం ఇతరులకు మంచి చేయకపోయినా పర్వాలేదు కానీ చెడు చేయకూడదనే నైతిక సూత్రాన్ని గుర్తుంచుకోవాలి.
మానవుడు సంఘజీవి. సమాజంలో బ్రతికేటప్పుడు ప్రతి మనిషి ఒకరికొకరు సహాయం చేసుకుంటూ జీవించాలి. కానీ స్వార్థం ,కుళ్ళు, కుతంత్రం, అసూయ ,క్రోధం వంటి దుర్గుణాల వల్ల మనుషులు తోటి వారికి ద్రోహం చేస్తూ ఉంటారు. కొందరైతే నమ్మించి మోసం చేస్తుంటారు. అది మహా పాపం. ఆ పాపాన్ని ఏదైనా అనుభవించేటప్పుడు గాని తెలియదు. అప్పుడు మేము ఏం పాపం చేశామో భగవంతుడా!! అని విలపించినా ప్రయోజనం ఉండదు. కత్తిపోటు తిన్న వ్యక్తికి సమాజంలో కొంతవరకు సానుభూతి లభిస్తుంది. అందరూ అతనికి సహాయం చేయటానికి ముందుకు వస్తారు .కానీ తప్పుడు పనులు చేసి సమాజంలో దొరికిపోయిన వ్యక్తి పరిస్థితి ఘోరంగా ఉంటుంది. సమాజం అతను మారినా నమ్మక, సూదులు వంటి మాటలతో కుళ్ళబొడుస్తూ ఉంటుంది. వారి పరువు, గౌరవం మట్టిపాలవుతాయి. సమాజం వారిని వారి కుటుంబాన్ని కూడా చీదరించుకుంటూ ఉంటుంది. జీవితాంతం చెరిగిపోని మచ్చగా మిగిలిపోతుంది. అంతేకాదు తప్పుడు పని చేసిన వ్యక్తి బయటికి ఎంత హాయిగా కనపడినా అతని అంతరాత్మ లేదా మనస్సాక్షి అతని ప్రతిరోజు పొడుస్తూనే ఉంటుంది ఈ మానసిక వేదన కత్తిపోటు కంటే కూడా నరకప్రాయంగా ఉంటుంది. కత్తితో గాయపరిస్తే ఒకరు ,ఇద్దరు గాయపడతారు కానీ అధికారంలో ఉండి బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నవారు చేసే తప్పుడు పనుల వల్ల అంటే అవినీతి ,అన్యాయం వల్ల లక్షల మంది జీవితాలు నాశనం అవుతాయి. ఉదాహరణకు ప్రాణం పోసే మందులు కూడా నకిలీవి తయారవుతూ ఉన్నాయి. తినే ఆహారం కూడా కల్తీ అవుతున్నది. ప్రజలు తినే సరుకుల్లో ఈ రోజుల్లో ఎన్నో నకిలీ సరుకులు వస్తున్నాయి. తాత్కాలికంగా వాటి వల్ల లాభం పొందినా ఆ పాపం అతని కుటుంబాన్ని ఏదో ఒక రూపంలో రోడ్డును పడేస్తుంది. అలాగే న్యాయాన్ని తొక్కి, నొక్కి అన్యాయాన్ని గెలిపించేవారు తాత్కాలికంగా డబ్బు సంపాదించవచ్చు కానీ ఆ కర్మ వారి ఇంట్లోనే అనారోగ్యంగాను పిల్లల నాశనంగాను మారి వారిని నిలువునా ముంచేస్తుంది. దీనినే కర్మ అంటారు. కాబట్టి సమాజంలో బ్రతికే ప్రతి ఒక్కరూ శారీరక హింసకు దూరంగా ఉండటమే కాకుండా ,తమ పనులు ఆలోచనలను కూడా ధర్మబద్ధంగా ఉండేలా చూసుకోవాలి అప్పుడే కర్మ పోటు అనే సుడిగుండంలో పడకుండా సుఖ సంతోషాలతో జీవించగలం.
శశిబాల.... శుభోదయం.

# పోలీసు నుంచి తప్పించుకునేందుకు...

**నెంబర్ ప్లేట్ల టాంపరింగ్..**
**100 మంది వాహనదారుల పై క్రిమినల్ కేసులు...**
**హైదరాబాద్ పోలీసుల స్పెషల్ డ్రైవ్...**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:**
వాహనాల నెంబరు ప్లేట్లను ఉద్దేశ్యపూర్వకంగా టాంపరింగ్ చేస్తు నగర రోడ్ల పై తిరుగుతున్న వాహనదారులపై హైదరాబాద్ పోలీసులు కొరడా ఝుళిపించారు. గత 8 నెలలు గా హైదరాబాద్ పోలీసులు సరిగా నెంబరు ప్లేటు లేకుండా, నెంబరు ప్లేట్ల అక్షరాలను తొలగించడం, ఇతరుల వాహనాల నెంబరును పెట్టుకుని తిరగడం వంటి అంశాలను సీరియస్ గా తీసుకుని స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకు మొత్తం 100 మంది వాహనాదారులు పోలీసులకు దొరికారు. ఈ వాహనదారులపై పోలీసులు క్రిమినల్ కేసులను నమోదు చేశారు. ఇలా నెంబరు ప్లేట్లను టాంపరింగ్ చేసిన వాహనదారులు పలు నేరాలకు సంబంధించిన కేసులలో కూడా ఉన్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో పోలీసులు నెంబరు ప్లేట్లను సరిగా పెట్టుకోకుండా తిరిగే వారి పై చట్టపరంగా కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. మోటర్ వెహికిల్ యాక్ట్ తో పాటు, ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ప్రతి వాహనదారుడు నెంబరు ప్లేటును ఏర్పాటు చేసుకోవాలని కోరుతున్నారు. నెంబరు ప్లేట్ల పై ఏలాంటి రాతలు కూడా ఉండొద్దని స్పష్టం చేస్తున్నారు.






ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక


సాంస్కృతికం
మన సంస్కృతి.. మన గర్వం..




మంగళవారం అక్టోబర్20, 2026
www.trinetnews.com


# కలం ఖడ్గం గా నిరంకుశత్వ పాలన ను ఎదిరించిన షోయబుల్లా ఖాన్







నిజం పాలనలో అణచివేత రజాకార్ల దుర్మార్గాల కు వ్యతిరేకం గా కలాన్ని ఖడ్గం చేసుకుని ఎదురించిన షోయబుల్లా ఖాన్ కు తెలంగాణ చరిత్రలో శాశ్వత స్థానం ఉంటుందని తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నాలేశ్వరం శంకరం అన్నారు శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గాన సభ నిర్వహణలో జరుగుతున్న ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపర లో భాగంగా షోయబుల్లా ఖాన్ యాది లో సమావేశం జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ శంకరం మాట్లాడుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయం లో జర్నలిజం లో పట్టా పొందిన షోయబ్ స్వయం గా ఇమ్రోజ్ దిన పత్రిక స్థాపించి నాడు రజాకార్ల దారుణాలు తన వ్యాసాల ద్వారా ప్రజలను చైతన్య పరచిన నిజాయితీ నిర్భయానికి ప్రతీక గా నిలిచారు అని చెప్పారు రజాకార్లు ఆయన పై పగ బట్టి చెప్పల్ బజార్ లోని ఆయన కార్యాలయం నుండి బయటకు వచ్చిన సమయం లో చేతులు నరికి హత్య చేశారు అని ఆవేదన వ్యక్తం చేశారు ఆయన చూపిన మార్గం లో అనుసరించటం నేడు పత్రికా రంగం లో ఉన్నవారి బాధ్యత అని అప్పుడే ఆయనకు నివాళి అని కోరారు గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించి మాట్లాడుతూ మహనీయులు జీవితాలు గుర్తు చేసుకునే ప్రయత్నం లో వారి జన్మ దిన తేదీలలో వీలును బట్టి యాది లో పేరిట గాన సభ తరచూ కార్యక్రమాలు నిర్వహిస్తోంది అని తెలిపారు వేదిక పై గాయని శ్రీదేవి సుందరవల్లి సామాజిక కార్యకర్త లు నైషధం సత్యనారాయణ పి ఎస్ ఆర్ మూర్తి పాల్గొన్నారు

# ఏలూరు నగర అభివృద్ధికి పక్కా ప్రణాళిక

**చిన్న స్థాయి నుంచి వచ్చిన శ్రీ రెడ్డి అప్పలనాయుడు కి టికెట్ కేటాయింపు గొప్ప నిర్ణయం**

**సామాన్యులకు రాజకీయ అవకాశాలను ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కల్పిస్తారు**

**కార్పొరేటర్ టికెట్ల కేటాయింపుపై కూటమిలో స్పష్టత ఉంది**

**స్థానిక సమస్యలు, పరిష్కారాలు పట్ల అభ్యర్థులకు ప్రణాళిక ఉండాలి**

**రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖామాత్యులు, జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ గారు**



**అమరావతి, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:**
ఏలూరు నగర అభివృద్ధి కోసం పని చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తాం. హమాలీ కూలీ గా, కార్మిక సంఘాల నాయకుడిగా పని చేసిన శ్రీరెడ్డి అప్పలనాయుడు లాంటి వ్యక్తిని ఏలూరు మేయర్ అభ్యర్థిగా శ్రీ పవన్ కళ్యాణ్ ఎంపిక చేయడం గొప్ప విషయం' అని రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖామాత్యులు, జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ గారు అన్నారు. కూటమి పార్టీలు సమన్వయంతో పని చేసి 2024 కంటే మంచి మెజారిటీతో ఏలూరు మేయర్ పీఠం సాధిస్తామన్నారు. ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ కూటమి పార్టీల సమన్వయ సమావేశం సోమవారం హోటల్ ఎస్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ "ఏలూరు జిల్లా రాష్ట్రంలోనే అభివృద్ధి, సూపరిపాలన, సంక్షేమంలో అయిదో స్థానం లో నిలిచింది. '22 ఏ' భూముల పరిష్కారం ఏలూరులోనే మొదలుపెట్టాం. త్వరలో 22 సీ లో ఉన్న భూముల సమస్య తీర్చేలా పరిష్కారం వెతుకుతాం. ఈ ఎన్నికల్లో ఏలూరు నగర అభివృద్ధిని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రజల ఆశీర్వాదంతో ముందుకు వెళ్తాం. ఒకపక్క రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో జరుగుతుంటే, స్థానిక సంస్థల పరిధిలో సైతం మరింత అభివృద్ధి చేసేలా ఈ ఎన్నికల్లో విజయం దోహదపడుతుంది. జనసేన పార్టీ అభ్యర్థి అయిన శ్రీ రెడ్డి అప్పలనాయుడు ని మేయర్ గా, 62 డివిజన్లలో కూటమి పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించి అభివృద్ధిలో ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని కోరుతున్నాం" అన్నారు.
ఈ సమావేశంలో ఏలూరు నగరపాలక సంస్థ మేయర్ అభ్యర్థి శ్రీ రెడ్డి అప్పలనాయుడు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, కూటమి నాయకులు కిషోర్, అంబికా కృష్ణ, శ్రీ నారా శేషు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న.. నిర్విరామ సీని సంగీత విభావరి






**హైదారాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 19:**
ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం, ఎస్. జానకమ్మ 12 గంటల నిర్విరామ సంగీత విభావరి 121 పాటలతో, 16 మంది గాయనీమణులతో కలసి పాడి ఇంటర్నేషనల్ వండ ర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించారు.
వరల్డ్ మ్యూజిక్ డే సందర్భంగా
సప్తస్వరాలు ఆధ్వర్యంలో నిర్వ హించిన సంగీత విభావరి కార్య క్రమంలో సంస్థ వ్యవస్థాపకులు, ప్రముఖ గాయకుడు వెంకట రమణ (చిన్నా పటేల్) 16మంది గా యనీమణులతో నిర్విరామం గా గానం చేసి వరల్డ్ రికార్డ్స్ సొం తం చేసుకున్నారు. అనంత రం జరిగిన సభ కార్యక్రమానికి ము ఖ్యఅతిథిగావంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు, ప్రముఖ గాయకుడు డాక్టర్ త్రినాధరావు, వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు బింగి నరేందర్ గౌడ్, సిహెచ్ వెంకటాచారి సమక్షంలో వెంకటరమణకు రికార్డ్స్ బహుకరించి మాట్లా డారు. వెంకటరమణ సుమధుర గాయకుడు అని అన్నారు. కరీం నగర్ జిల్లా జగిత్యాలకు చెందిన వెంకటరమణ వృత్తి రీత్యా దు బాయిలో నివసిస్తూ సంగీత రం గంలో రాణించడం గొప్ప విష యం అని, ఆయన భవిష్యత్తు లో మరెన్నో రికార్డ్స్ సాధించా లని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గాయనీమణులు సాయి పావని, స్నేహ హాసంతి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# యువ శక్తి ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలు





**హైద్రాబాద్, ట్రైనెట్ న్యూస్,అక్టోబర్,19.**
బన్సీలాల్ పేట్, సికింద్రాబాద్ యువ శక్తి ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు రంగరంగ వైభవంగా నిర్వహించారు.
ఇందులో భాగంగా సోమవారం మధ్యాహ్నం అమ్మవారి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.
కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఎలకొండ శ్రీనివాస్ ముదిరాజ్ శ్రీనివాస్ ముదిరాజ్,లి, విజయ్ కుమార్, రామ్ మోహన్, టీ. శ్రీనివాస్, మొగులయ్య, శ్రీనివాస్, సాయిబాబా, చింటూ, లక్ష్మీనారాయణ, నవీన్, రవీందర్, జనార్దన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బెంగాలీ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గా పూజ వేడుకలు





**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 19 :**
బెంగాలీ కల్చరల్ అసోసియేషన్ (బీసీఏ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 53వ సార్వజనీన దుర్గా పూజ వేడుకలు హైదరాబాద్‌లో ఘనంగా కొనసాగుతున్నాయి. సప్తమి, అష్టమి, నవమి వేడుకలు విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదు దశాబ్దాలకు పైగా వివిధ వర్గాల ప్రజలను ఒక్కచోట చేర్చి, సంస్కృతి సంప్రదాయాలను ప్రోత్సహిస్తున్న బీసీఏ సేవలను ఆయన అభినందించారు. నగరంలోని కాకుండా కోల్‌కతా, ముంబై, ఢిల్లీ నగరాలకు చెందిన ప్రముఖ కళాకారుల ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. విజయదశమి సందర్భంగా ఉదయం 11 గంటలకు పుష్పాంజలితో పాటు అమ్మవారికి మాయేర్ బరణ్, సిందూర్ ఖేలా కార్యక్రమాలను నిర్వహించి
సాయంత్రం అమ్మవారి నిమజ్జన ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు సంజయ్ పాన్, సహాయ ప్రధాన కార్యదర్శి,డాక్టర్ త్రిషీతా ముఖర్జీ , సౌరభ్ బెనర్జీ, బర్నాలి బోస్, డాక్టర్ ప్రసెన్‌జిత్ రాయ్, సౌవిక్ ఛటర్జీ, సుబ్రతో మల్లిక్, సర్మిలి బెనర్జీ, సౌమ్యరూప మల్లిక్, బైశాలి చక్రవర్తి, శిబాని మైతీ, అనితా దాస్‌గుప్తా, బిప్లబ్ ముఖోపాధ్యాయ్, శ్రీ ఎస్.ఎన్. సిన్హాతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు .

# ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్‌రెడ్డి

**ధర్మం, సత్యం, ఐకమత్యం విజయదశమి సందేశం --**
**చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరాలి**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:**
చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో దసరా పండుగకు ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. ఈ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, శాంతి, సంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. దసరా పండుగ ధైర్యం, ధర్మం, సత్యం, ఐకమత్యం, ఆత్మవిశ్వాసం వంటి గొప్ప విలువలను మనకు బోధిస్తుందని సీఎం అన్నారు. మనలోని అహంకారం, అసూయ, ద్వేషం, అన్యాయం వంటి చెడు లక్షణాలను విడనాడి, ప్రేమ, కరుణ, సోదరభావం, మానవత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ పండుగ సందేశమిస్తోందని పేర్కొన్నారు.
రాక్షసుడైన మహిషాసురుడిని సంహరించి దుష్టశక్తులపై విజయం సాధించిన అమ్మవారి శక్తి, శ్రీరాముడు రావణాసురుడిపై సాధించిన విజయాన్ని విజయదశమి పర్వదినం గుర్తుచేస్తుందని తెలిపారు. సత్యం, ధర్మం, న్యాయం ఎప్పటికైనా విజయం సాధిస్తాయనే విశ్వాసాన్ని ఈ పండుగ మనలో పెంపొందిస్తుందని అన్నారు. తెలంగాణలో దసరా వేడుకలకు ప్రత్యేకమైన సాంస్కృతిక ప్రాధాన్యం ఉందని సీఎం గుర్తుచేశారు. పండుగ సందర్భంగా జమ్మిచెట్టుకు పూజలు చేయడం, జమ్మి ఆకులను బంగారంగా భావించి పెద్దలకు అందజేసి వారి ఆశీర్వాదాలు తీసుకోవడం మన సంప్రదాయాల్లో భాగమని తెలిపారు. ఈ ఆచారం ప్రకృతిని ప్రేమించడం, పెద్దలను గౌరవించడం, పరస్పర ప్రేమాభిమానాలను పెంపొందించుకోవడం వంటి విలువలను చాటిచెబుతుందని పేర్కొన్నారు. ఈ విజయదశమి ప్రతి ఇంటా ఆనందాల పూలు పూయించాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని సీఎం ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, విజయాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలంతా సంతోషంగా, సౌభ్రాతృత్వంతో పండుగను జరుపుకోవాలని, ధర్మం, మానవత్వం, ఐకమత్యం వెల్లివిరిసే సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

**భక్తిశ్రద్ధలతో దుర్గా హోమం నిర్వహణ**

**సీతాఫల్మండి, అక్టోబర్ 19 (ట్రైనెట్ న్యూస్):**
సీతాఫల్మండి బీదలబస్తిలోని శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ అమ్మవారు వివిధ అలంకరణల్లో భక్తులకు దర్శనమిచ్చారు. సోమవారం మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో దుర్గా హోమం నిర్వహించారు.
ప్రతిరోజూ అమ్మవారిని వివిధ రూపాల్లో సుందరంగా అలంకరించిన అర్చకులు నిఖిల్‌ను పలువురు భక్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో శేషగిరిరావు, మల్లేశ్, సత్యనారాయణ, రాజమౌళి, గోవింద్, శ్రీనివాస్, శ్రీకాంత్, చందనప్రియ, వందనప్రియ, బుచ్చమ్మ, వర్ణిక తదితరులు పాల్గొన్నారు.





# సింగరేణి అధికారులకు దసరా కానుక

హైదరాబాద్: సింగరేణి అధికారులకు తెలంగాణ ప్రభుత్వం దసరా కానుక ప్రకటించింది. కోల్‌ఇండియా తరహాలో వేతనాల పెంపునకు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఎగ్జిక్యూటివ్ క్యాడర్ 1-7 వరకు.. సుమారు 1,800 మందికి ప్రయోజనం కలగనుంది. సెప్టెంబర్ 25 నుంచి ఆర్థిక ప్రయోజనాలు వర్తించేలా ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో సింగరేణి అధికారులు చేసిన విజ్ఞప్తిని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈమేరకు నెరవేర్చారు.


edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136